

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 374 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 23 మార్చి 2025 | వెల : 4/-




# వారి డామినేషన్ వద్దు



- ఆ మార్గాలను అనుసరించాల్సిందే అన్న రేవంత్
- జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే.. దక్షిణాది రాష్ట్రాలు ఒప్పుకోవు
- లోక్‌సభ సీట్లను మరో 25 ఏళ్లు పెంచకూడదు సిఎం రేవంత్ రెడ్డి
- 50డీలిమిటేషన్‌ను మేం అంగీకరించం..?
- ద్వితీయ శ్రేణి పౌరులుగా మారే ప్రమాదం ఉంది:
- రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

చెన్నై

డీలిమిటేషన్‌లో అన్యాయం జరగకుండా దక్షిణాది రాష్ట్రాలు ఉమ్మడిగా పోరాటం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఫెయిర్ డిలిమిటేషన్ జేఏసీ సమావేశంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలు ఉద్యోగ ఉపాధి కల్పనల్లో పాటు జీడీపీ పెరుగుదల సంక్షేమ పథకాల అమలు వంటి అన్నిటిలోనూ ముందంజలో ఉందన్నారు. బీహార్ ఒక రూపాయి కేంద్రానికి పన్ను కడితే ఆరు రూపాయలు పొందుతోందని.. ఉత్తరప్రదేశ్ రెండు 30 పైసలు పొందుతోందని తెలిపారు. అయితే కర్ణాటక 26 పైసలు, తమిళనాడు 16 పైసలు, తెలంగాణ 42 పైసలు పొందుతోందని చెప్పుకొచ్చారు. జనాభా ప్రాతపదికన డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవని వెల్లడించారు.

జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే.. దక్షిణాది రాష్ట్రాలు ఒప్పుకోవని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అధ్యక్షత జరిగిన సమావేశంలో రేవంత్ పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం రేవంత్ మాట్లాడుతూ.. లోక్ సభ సీట్లు పెంచకుండా, రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలని అన్నారు. డీలిమిటేషన్ రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుందని పేర్కొన్నారు. - మిగతా3లో




త్వరలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ల (జీపీఓ)

# నియామకం

- రాష్ట్రంలో వీఆర్వో, విఎఫ్+ వ్యవస్థను పునరుద్ధించాలని భావిస్తోన్న ప్రభుత్వం
- ఇందులో భాగంగా రెవెన్యూ గ్రామానికి అధికారిని నియమించడానికి ప్రభుత్వం నిర్ణయం
- మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి మొదట ఆప్షన్స్ తీసుకుని, తరువాత నియామకాలు చేపట్టనున్నట్లు ఆర్థిక శాఖ తాజా ఉత్తర్వులు
- గత ఏడాది డిసెంబర్ 28 వరకు వీఆర్వోలు, వీఆర్ఏల పునరుద్ధరణకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వీఆర్వో, VF+ వ్యవస్థను పునరుద్ధించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా రెవెన్యూ గ్రామానికి అధికారిని నియమించడానికి - మిగతా3లో




# సొంత దేశంలోనే రాజకీయ అధికారాలు కోల్పోతాం

**చెన్నై :** కేంద్రం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని చెన్నైలో సమావేశమైన దక్షిణాది రాష్ట్రాల్లోని కొన్ని పార్టీలు తీర్మానించాయి. ఒక జేఏసీగా ఏర్పడి పోరాటం చేయాలని నిర్ణయించాయి. ప్రస్తుతానికి జనాభాప్రాతిపదికన జరిగే డీలిమిటేషన్‌తో కొన్ని రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని భావించాయి. అందుకే పాతికేళ్ల పాటు ఈ డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు చేసిన కొన్ని తీర్మానాలను సమావేశానికి హాజరైన నేతలు చర్చించి ఆమోదించాయి. కేంద్రం చేపట్టే చర్యలపై పోరాటానికి ప్రత్యేకంగా జేఏసీ ఏర్పాటు చేయబోతున్నట్టు నిర్ణయించారు. వివిధ పరిస్థితులు కారణంగా వివిధ పార్టీలు సమావేశానికి రాలేకపోయాయని నేతలు వివరించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వైసీపీ కూడా కూడా ఈ సమావేశానికి రాలేకపోయిందని అన్నారు. ఆ పార్టీ తమతోనే ఉందని ఎంపీ కనిమొళి ప్రకటించారు. వచ్చే సమావేశానికి ఆ పార్టీ కచ్చితంగా వస్తుందని అభిప్రాయపడ్డారు. రెండో సమావేశం హైదరాబాద్‌లో పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టాలిన్‌కు విజ్ఞప్తి చేశారు. మిగతా నేతలతో చర్చించి ఓ నిర్ణయానికి వద్దామని ఆయనకు స్టాలిన్ సూచించారు. జేఏసీని ఎవరు లీడ్ చేయాలనే వాటిపై త్వరలోనే క్లారిటీ వస్తుందని నేతలు తెలిపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందనే అంశంపై చర్చించేందుకు తమిళనాడు రాజధాని చెన్నైలో అధికార పార్టీ అయిన డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఈ సమావేశంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మాట్లాడారు. జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆయన ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష సమావేశం చరిత్రాత్మకంగా నిలిచిపోతుంది. ప్రస్తుత జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలి. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం తగ్గితే, అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం కూడా తగ్గుతుంది. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతి లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి



వస్తుంది. రైతులకు మద్దతు తగ్గుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ కొత్త పరిణామాలతో సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతాం" అని సిఎం స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. న్యాయబద్ధంగా, పారదర్శకంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. "జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణ భారత రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయి. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించలేదు సరికదా, ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డాం" అని అన్నారు. చెన్నై వేదికగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, విపక్ష నేతలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. పంజాబ్, కేరళ రాష్ట్రాల ముఖ్యమంత్రులు భగవంత్ మాన్, పినరయి విజయన్, శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు బల్వీందర్ సింగ్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. డీలిమిటేషన్ విషయంలో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంతకుముందు కూడా చెప్పారు. అయితే ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ తరపున ఏ పార్టీ రాకపోవడం గమనార్హం. అధికారంలోని టిడిపి, జనసేన పార్టీలు బిజేపీతో కూటమిలో ఉండగా.. రాష్ట్ర అధికారాల కోసం వైసీపీ కూడా హాజరుకాకపోవడం ఆశ్చర్యకరం. మరోవైపు ఈ సమావేశంపై బిజేపీ విమర్శలు చేసింది. నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే ఈ సమావేశం నిర్వహిస్తున్నారని బిజేపీ నాయకురాలు తమిళిసై సౌందరరాజన్ ఆరోపించారు. కావేరీ జలాలు, ఇతర కీలక అంశాలపై ఇలాంటి అఖిలపక్ష సమావేశాలు ఎందుకు నిర్వహించట్లేదని ఆమె ప్రశ్నించారు.

# అప్పుడు కూడా జడ్జి యశ్వంత్ ఇంట్లో నోట్ల కట్టల కుప్ప!

**న్యూఢిల్లీ:** జస్టిస్ యశ్వంత్ వర్మ.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన పేరు. భారీ అవినీతి ఆరోపణ నడుమ యశ్వంత్ పేరు ఇప్పుడు ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న యశ్వంత? వర్మ ఇంట్లో ఇటీవల అగ్ని ప్రమాదం జరగ్గా, అక్కడ పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కనిపించాయని ఒకవైపు ఆరోపణలు.. వీటి విలువ కోట్ల రూపాయిలు ఉంటుందని మరొవైపు అంచనాలు. ఒకవైపు జస్టిస్ ఇంట్లో ఏమీ నగదు దొరకలేదని ఢిల్లీ అగ్ని మాపక చీఫ్ అన్నట్లు ఒకవైపు, తాను అనలేదని మళ్లీ మరొకవైపు. ఇవే వార్తలు గత రెండు రోజుల నుంచి. చక్కర్లు కొడుతున్నాయి. అంటే ఈ కేసుపై సమగ్ర దర్యాప్తు జరిగితేనే అసలు విషయం బయటకురాదు. న్యాయవవస్థలో ఉన్న ఒక జడ్జిపై ఆరోపణ వచ్చినప్పుడు దాన్ని 'లెక్క సరిచేసుకునే' బాధ్యత సదరు జడ్జిపై కూడా ఉంటుంది. ఇప్పటివరకూ జస్టిస్ యశ్వంత్ వర్మ నుంచి ఒక్క మాట పెదవి దాటలేదు. మరి ఆయన మౌనం పాటిస్తున్నారా.. వెనుక ఉండి ఏమైనా ' కథ' నడిపిస్తున్నారా అనేది కూడా ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది.

2018లోనే వర్మపై సీబీఐ ఎఫ్ఐఆర్..!

తాజాగా జరిగింది ఒకటైతే,. 2018లో జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదైంది. సింబాలి సుగర్ మిల్స్ కుంభకోణానికి సంబంధించి యశ్వంత్ పై కేసు ఫైల్ చేసింది సీబీఐ. దానికి ఆ సమయంలో యశ్వంత్ నాన్ ఎగ్జిక్యూటివ్



డైరెక్టర్ గా వ్యవహరించారు. ఆ సమయంలో యశ్వంత్ వర్మ ఇంట్లో లెక్కల్లో చూపని భారీ నగదు దొరకడంతో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అయితే 2012 సంవత్సరంలో జనవరి, మార్చి నెలల మధ్యలో ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్(ఓబీసీ)కి సింభోలి షుగర్ మిల్స్ వందల కోట్లలో టోకరా వేసి ఘటన అప్పట్లో సంచలనమైంది.. సదరు బ్యాంకును మోసం సుమారు రూ. 148.59 కోట్లను అక్రమ మార్గంలో సింభోలి షుగర్ మిల్స్ ఖాతాలోకి మళ్లించారు. 5వేలు మంది రైతులకు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి బ్యాంక్ రుణానికి వెళ్లి, ఆ రైతుల పేర్లతో తప్పుడు పత్రాలు(కేవైసీ) సృష్టించి మోసానికి తెరలేపారు సింభోలి షుగర్ మిల్స్.

## బుల్లెట్లను పెనంపై వేడి చేసిన పోలీస్ అధికారి.. తర్వాత ఏం జరిగిందంటే?




**తిరువనంతపురం:** ఖాళీ బుల్లెట్లను పెన్నంపై వేడి చేసేందుకు పోలీస్ అధికారి ప్రయత్నించాడు. వాటిల్లో గన్‌పౌడర్ ఉండటంతో పేలుడు సంభవించింది. అయితే మంటలు వ్యాపించక పోవడంతో ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న పోలీస్ ఉన్నతాధికారులు ఈ సంఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు. కేరళలోని కొచ్చిలో ఈ సంఘటన జరిగింది. మార్చి 10న త్రిపుణితురలోని కొచ్చి సిటీ పోలీసులకు చెందిన ఆర్మ్‌డ్ రిజర్వ్ క్యాంపులోని కిచెన్‌లో ఖాళీ బుల్లెట్లను పెన్నంపై వేడి చేసేందుకు ఒక పోలీస్ అధికారి ప్రయత్నించాడు. వాటిల్లో గన్‌పౌడర్ ఉండటంతో పేలుడు సంభవించింది. గ్యాస్ సిలిండర్లు ఉన్న ఆ కిచెన్‌లో మంటలు వ్యాపించకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ నేపథ్యంలో ఆ అధికారి నిర్లక్ష్యంపై అంతర్గతంగా దర్యాప్తు జరుపుతున్నారు.

కాగా, పోలీసు అధికారులు, ప్రముఖుల అంత్యక్రియల కోసం గన్‌పౌడర్ ఉన్న ఖాళీ బుల్లెట్లను వినియోగిస్తారని పోలీస్ అధికారి తెలిపారు. తుప్పు పట్టిన వాటిని వినియోగించేందుకు ఎండలో ఉంచుతారని చెప్పారు.

మరోవైపు ఒక పోలీస్ అధికారి అంత్యక్రియల కోసం ఖాళీ బుల్లెట్లను ఎస్ఐ సిద్ధం చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. అయితే కాస్త తుప్పుపట్టిన వాటిని ఎండలో ఉంచడం బదులుగా పెన్నంపై ఆయన వేడి చేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో వేడికి ఖాళీ బుల్లెట్లలో ఉన్న గన్‌పౌడర్ వల్ల పేలుడు సంభవించినట్లు వివరించారు. గ్యాస్ సిలిండర్లు ఉన్న ఆ కిచెన్‌లో మంటలు పెద్దగా వ్యాపించకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని అన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్స్‌పై కేంద్రం కొరడా



ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్లపై కేంద్రం కొరడా ఝుళిపించింది. జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు అక్రమ ఆఫ్‌షోర్ ఆన్‌లైన్ గేమింగ్ సంస్థల 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశారని.. దాదాపు 2,400 బ్యాంక్ ఖాతాలను అటాచ్ చేసినట్లుగా ఆర్థిక మంత్రిత్వ శాఖ శనివారం తెలిపింది. రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు పేర్కొంది. మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌తో అప్రమత్తంగా ఉండాలని.. వాటిని ఎవరూ వినియోగించొద్దని డీజీజీఐ సూచించింది. కొన్ని సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాన్ని దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతున్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌పై చర్యలు తీసుకున్నామని.. 357 వైబ్‌సైట్స్‌ని ఐటీశాఖ సమన్వయంతో బ్లాక్ చేసినట్లు మంత్రిత్వశాఖ పేర్కొంది. బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా వేసినట్లు పేర్కొంది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టి.. వారికి సంబంధించిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నది. చాలామంది బాలీవుడ్ ప్రముఖులు, క్రికెటర్లు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్ ఈ ప్లాట్‌ఫామ్స్‌కు ప్రచారం నిర్వహిస్తున్నట్లుగా గుర్తించినట్లు పేర్కొంది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ఆ ప్లాట్‌ఫామ్స్ వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీసే అవకాశం ఉందని.. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలున్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. జీఎస్టీ చట్టం ప్రకారం.. ఆన్‌లైన్ గేమింగ్‌కు 28శాతం జీఎస్టీ విధిస్తున్నారు. ఈ రంగంలో పని చేస్తున్న సంస్థలు జీఎస్టీ కింద రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. రాబోయే ఐపీఎల్ సీజన్‌తో సహా చట్టవిరుద్ధమైన గేమింగ్ కార్యకలాపాలను అరికట్టేందుకు మరింత కఠిన చర్యలు ఉంటాయని పేర్కొంది.

## డీలిమిటేషన్ మెడపై వేలాడుతున్న కత్తి కేరళ సీఎం విజయన్



డీలిమిటేషన్ అంశంపై చెన్నైలో విపక్షాల నేతలు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. డీలిమిటేషన్‌పై న్యాయ పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేరళ సీఎం పీ విజయన్ మాట్లాడారు. పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ అంశంపై మెడపై వేలాడుతున్న కత్తిలా ఉందన్నారు. ఎవరితోనూ చర్చించకుండానే డీలిమిటేషన్ అంశంపై బీజేపీ అడుగులు వేసిందని ఆరోపించారు. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకమని, ప్రజాస్వామ్య ప్రక్రియకు విరుద్ధమని అభివర్ణించారు. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాల డీలిమిటేషన్ జరిగితే సీట్లు తగ్గుతాయన్నారు. బీజేపీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ ఓ వీడియో సందేశంలో జేఏసీ సమావేశం చాలా కీలకమైందన్నారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్.. జనాభాను నియంత్రించే రాష్ట్రాలకు అన్యాయమన్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ చేయకూడదనేది తమ డిమాండ్ అన్నారు. అన్ని సందేహాలను నివృత్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలతో సవివరంగా చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో డీలిమిటేషన్‌పై నేతలు తీర్మానం చేశారు. డీలిమిటేషన్ అంశంపై ప్రజాస్వామ్య పద్ధతిలో అన్ని వాటాదారులతో సవివరమైన చర్చలు జరపాలని తీర్మానం డిమాండ్ చేశారు. 42వ, 84వ, 87వ రాజ్యాంగ సవరణలను పరిరక్షించాలని.. అందులో జనాభా నియంత్రణ చర్యలు అమలు చేయబడినట్లుగా నేతలు పేర్కొన్నారు. తద్వారా దేశ జనాభాను నియంత్రించవచ్చని.. జనాభా నియంత్రణ చేసిన రాష్ట్రాలను శిక్షించకూడదని నేతలు పేర్కొన్నారు. జేఏసీ తర్వాతి మీటింగ్ హైదరాబాద్‌లో జరుగనున్నది. ఇంకా తేదీ ఖరారు కాలేదు. సమావేశంలో డీఎంకే ఎంపీ కనిమొళి మాట్లాడుతూ ప్రతిపాదిత డీలిమిటేషన్‌లో పారదర్శకత లోపించిందని, ఇందుకు సంబంధించి వివిధ వాటాదారులతో ఎలాంటి చర్చ జరగలేదని అన్నారు. 1971 జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంట్ స్థానాలపై విధించిన నిషేధాన్ని మరో 25 ఏళ్ల పాటు పొడిగించాలని డిమాండ్ చేశారు.

# దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ వివక్ష కొత్త కాదు

-మొదటిపేజీ తరువాయి

కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు ప్రజల నుంచి అనేక అంశాలు స్ఫూర్తిగా తీసుకుని నడుస్తాం. అస్తిత్వం కోసం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు దేశానికి స్ఫూర్తినిచ్చింది. ద్రావిడ ఉద్యమం తమ హక్కులు సాధించుకోవడానికి దక్షిణాది రాష్ట్రాలకు ఒక దిక్సూచిలా పనిచేస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు . మందబలం ఉంటే నియంతృత్వం రావద్దు. దేశ అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు ఈ డిలిమిటేషన్ విధానంతో నష్టం, దేశాన్ని వెనక్కి నడిపిస్తున్న ఉత్తరాది రాష్ట్రాలకి లాభం చేకూరుస్తుంది. జిడిపిలో దేశానికి 36% భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు శిక్ష పడుతుంది. ఇది సరైన నిర్ణయం కాదు. కేంద్ర ప్రభుత్వ దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష చూపడం కొత్తేమీ కాదు. కానీ డీలిమిటేషన్ అనేది కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడానికి పరిమితం కాదు. నిధుల కేటాయింపుల్లోనూ నష్టం జరగబోతుంది. వీటి కేటాయింపుల్లో కూడా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారితీసే అవకాశం ఉన్నది. ఆర్థిక వనరుల కేంద్రీకృతం జరగడం వలన భవిష్యత్తులోనూ ప్రస్తుతం ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న నిధుల కేటాయింపులు అన్యాయం పెరుగుతుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై అన్ని రాష్ట్రాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రంలోని



ఎన్డీయే ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆరోపించారు. డీలిమిటేషన్ కారణంగా తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.
జనాభా ఆధారంగా సీట్లు పెంచడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. ఈ విధానాన్ని అవలంబిస్తే అనేక నష్టాలు జరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. దేశాభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ విధానాన్ని అనుసరించడం ద్వారా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారితీసే అవకాశం ఉందని అన్నారు.

**బుల్లెట్ రైలు ఉత్తరాదికే పరిమితం**

అన్ని రాష్ట్రాలకు సమన్యాయమని చెప్పే కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులు ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చర్యలు దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయం పైన పుండుపైన ఉప్పు రుద్దినట్టుగా ఉన్నాయి. ఓ ప్రాంతంపై మరో ప్రాంతం ఆదిపత్యం చలాయించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. కేవలం జనాభా ఆధారంగా ఎంపీ సీట్లు పెంచితే దేశ సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలుగుతుంది. వెనుకబడిన రాష్ట్రాలకు నిధులు కేటాయించడాన్ని మేం వ్యతిరేకించలేదు. కేవలం నిధుల కేటాయింపుల వివక్షను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

**భారత్ సూపర్ కావాలంటే..**

1971 తర్వాత ఉన్న పార్లమెంటు సీట్లు కేటాయింపు తర్వాత జరిగిన జనాభా నియంత్రణ వలన దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగడం అన్యాయం. దేశ అభివృద్ధి కోసం జనాభా నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయి. ఉత్తరాది రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విఫలం కావడంతో వారికి డీలిమిటేషన్లో లబ్ధి జరగడం కరెక్టేనా. స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలకు 2047 నాటికి సూపర్ పవర్ కావాలి అంటే అభివృద్ధి సాధించిన రాష్ట్రాలకు ప్రోత్సహించాలి. కానీ శిక్షించకూడదు. ఈరోజు మనం డీలిమిటేషన్‌పై వ్యతిరేకించకపోతే చరిత్ర మనల్ని క్షమించదు, భవిష్యత్ భవిష్యత్తు తరాలు ఈరోజు మన మౌనాన్ని తప్పకుండా ప్రశ్నిస్తాయని కేటీఆర్ అన్నారు.

# వారి డామినేషన్ వద్దు..

-మొదటిపేజీ తరువాయి

లోక్‌సభ సీట్లను మరో 25 ఏళ్లు పెంచకూడదని డిమాండ్ చేశారు. ఒకవేళ డీలిమిటేషన్ జరిగితే.. యూపి, బీహార్, ఎంపి, రాజస్థాన్.. మిగితా రాష్ట్రాలపై ఆధిపత్యం చలాయిస్తాయని.. ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యాన్ని ఒప్పుకునేది లేదని రేవంత్ స్పష్టం చేశారు. యూపీ, ఎంపీ, బీహార్ తదితర రాష్ట్రాల డామినేషన్ అంగీకరించేది లేదన్నారు. 2026లో మోడీ డీలిమిటేషన్ అమలు చేయదలిస్తే ఇందిరాగాంధీ, వాజ్‌పేయి మార్గాలు అనుసరించాలని చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్ రాష్ట్రాల అంతర్గతంగా చేస్తూ మహిళా రిజర్వేషన్, ఇతర రిజర్వేషన్లు అమలుకు పూనుకోవాలని అన్నారు. ప్రస్తుత 534 సీట్లలో దక్షిణాదికి 130 సీట్లు ఉందని... అంటే 24 శాతం ఉందన్నారు. దీన్ని 33 శాతానికి పెంచాలని... ఆ విధంగా దక్షిణాది రాష్ట్రాల సీట్లు మరింత పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా బలహీనపరుస్తోందని



ఈ ప్రక్రియ జరగాలంటే దక్షిణాదికి లోక్‌సభలో 33 శాతం సీట్లు ఇవ్వాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రస్తుతం దేశం పెద్ద సవాల్‌ను ఎదుర్కొంటోంది, బీజేపీ జనాభా విధానాన్ని కొనసాగిస్తోంది. డీలిమిటేషన్ దక్షిణాది రాష్ట్రాల రాజకీయ కుదింపుగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం దక్షిణాది రాష్ట్రాల అభిప్రాయం తీసుకుని, నియోజకవర్గాల పునర్ విభజన చేపట్టాలి. దేశమంటే అన్ని రాష్ట్రాల కలయిక.నియోజకవర్గాల పెంపుపై మన అభిప్రాయాలను పంచుకోవాలి..ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలి. నా అభిప్రాయాలను మీతో పంచుకుంటున్నాడీలిమిటేషన్ పై మనందరిని ఏకతాటిపై తెచ్చిన తమిళనాడు సీఎం స్టాలిన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు రేవంత్ రెడ్డి.
1971లో జనాభాను నియంత్రించాలని దేశం నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలు దాన్ని అమలు చేస్తే ఉత్తరాదిలోని పెద్ద రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విఫలమయ్యాయి.
దక్షిణాది రాష్ట్రాలన్నీ వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించాయి జీడీపీ, తలసరి ఆదాయం వేగంగా ఉద్యోగాల కల్పన మెరుగైన మౌలిక వసతుల కల్పన, సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో మంచి ప్రగతి సాధించాయి.

# బీజేపీ వైపు యాంటి కాంగ్రెస్ ఓటింగ్

**హైదరాబాద్ :** రాజకీయాల్లో మౌనం కూడా ఓ భాషే అంటారు రాజకీయ విశ్లేషకులు. మౌనం చాలా సమస్యలకు పరిష్కారం అంటారు. మౌనం అనేక భావాలకు ప్రతీక అని ఎవరికి నచ్చిన భావాన్ని వారు తీసుకోవచ్చని కూడా అంటారు. రాజకీయ మౌనం పాటిస్తూ.. అప్పుడప్పుడు పార్టీ క్యాడర్ కు సంకేతాలు పంపుతున్న గులాబీ బాస్ కేసీఆర్ తీరు ఆ పార్టీలో చర్చకు దారి తీస్తోంది. ఎందుకంటే గతంలో ద్విముఖ పోటీగా తెలంగాణ రాజకీయాలు ఉండేవి. అందులో నెంబర్ వన్ పార్టీగా బీఆర్ఎస్, ఆ తర్వాతి స్థానాల కోసం కాంగ్రెస్, బీజేపీలు పోటీ పడ్డాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నెంబర్ గేమ్ మారింది. పోటీలోకి బీజేపీ వచ్చింది. బీఆర్ఎస్ ది రెండో స్థానమో లేక మూడో స్థానమో తెలియని పరిస్థితి ఉంది. సాంకేతికంగా గత ఎన్నికల్లో ఎమ్మెల్యేలను బట్టి చూస్తే బీఆర్ఎస్ ది రెండో స్థానం. కాని ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలను బట్టి గులాబీ పార్టీ ఏ స్థానంలో ఉంది అన్న ప్రశ్న తలెత్తుతోంది.పదేళ్ల అధికార రాజకీయాలు సాగించిన బీఆర్ఎస్ కు గత శాసన సభ ఎన్నికల్లో గట్టి దెబ్బ తగిలింది. ముచ్చటగా మూడో సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ రికార్డ్ కొడదామనుకున్న కారు పార్టీకి కాంగ్రెస్ బ్రేకులు వేసి అధికార పీఠాన్ని తన్నుకుపోయింది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్కటంటే ఒక్క ఎంపీ సీటు గెలవలేక చతికల పడింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 8 ఎంపీలు గెలిస్తే, బీజేపీ కూడా మిగతా 8 ఎంపీలను గెలుపించుకోగలిగింది. ఎం.ఐ.ఎం పార్టీ ఒక స్థానంలో గెలిచింది. పార్లమెంట్ లో గులాబీ ప్రాతినిధ్యమే లేకపోయిన పరిస్థితి. మరో వైపు బీజేపీ క్రమ క్రమంగా తన బలం పెంచుకుంటూ వస్తోంది. ఇటీవల జరిగిన 3 ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరిగితే రెండు స్థానాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని కాదని బీజేపీ గెలుచుకుంది. ఈ గెలుపు అటు కాంగ్రెస్ ను, ఇటు బీఆర్ఎస్ ను షాక్ కు గురిచేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ మంది ఎమ్మెల్యేలను బీజేపీ గెలిపించుకుంది, పార్లమెంట్ ఎన్నికల్లో 8 మందిని గెలిపించుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరిని ఇలా బీజేపీ క్రమ క్రమంగా చాప కింద నీరులా తెలంగాణలో తన బలం పెంచుకుంటూ పోతోంది.ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను బీజేపీ గెలుచుకోవడం ఇప్పుడు బీఆర్ఎస్ లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఎంపీ ఎన్నిల్లో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందన్న చర్చ ఓ వైపు నడుస్తోంది. ఇది నిజమా కాదా అన్న అయోమయంలో గులాబీ క్యాడర్ ఉంది. ఒక వేళ అదే నిజం అయితే బీఆర్ఎస్ భవిష్యత్తు ఏంటి అన్న ప్రశ్నలను పార్టీలోని లీడర్లు వారితో పాటు క్యాడర్ సంధిస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను టార్గెట్ చేస్తూ ఏడాదిగా రాజకీయాలు చేస్తున్నాం, మరో వైపు బీజేపీ ప్రతీ ఎన్నికల్లో తన బలం పెంచుకుంటూ ముందుకు




సాగుతోంది. అటు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు బీఆర్ఎస్ గెల్చుకోలేకపోయింది. ఇక ఎమ్మెల్సీ ఎన్నికల్లో అసలు బరిలోకే దిగలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఎన్నికల నాటికి బీజేపీ రెండో స్థానంలో ఉండి బీఆర్ఎస్ మూడో స్థానం కోసం పోటీ పడాల్సి వస్తుందన్న నిరాశలో పార్టీ నేతలు, శ్రేణులు ఉన్నాయి. అటు కేంద్రంలో ఉన్న బీజేపీ, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీల మధ్య బీఆర్ఎస్ నలిగిపోతున్నట్లు పార్టీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.గత ఏడాదిగా కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోంది. బీజేపీని మాత్రం చూసీ చూడనట్లు గులాబీ నేతలు వ్యవహరిస్తున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలన తర్వాత ఆ పార్టీకి ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని గులాబీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అయితే ఆ వ్యతిరేక పవనాలు బీఆర్ఎస్ వైపు కాకుండా బీజేపీకి లాభం చేకూరేలా ఉన్నాయన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్ వ్యతిరేకతను రాజకీయ లబ్ధిగా మార్చుకునే విషయంలో గులాబీ పార్టీ వెనకపడిందన్న అభిప్రాయం పార్టీ ముఖ్య నేతల వద్ద గులాబీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టకపోవడం పైన విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే కేసీఆర్ ముందుఈ విషయాలను ప్రస్తావించేందుకు ముఖ్య నేతలు ప్రస్తావించినా గులాబీ బాస్ మౌనం దాల్చినట్లు సమాచారం. ఇప్పటికైనా పార్టీ అధినేతగా క్యాడర్ కు బీజేపీ విషయంలో అనుసరించాల్సిన వ్యూహం బహిర్గతం చేయకపోతే రానున్న రోజుల్లో రాజకీయ ఇబ్బందులు తప్పవని ముఖ్యనేతలు సైతం అభిప్రాయపడుతున్నారుబీజేపీని దూకుడుగా ఎదుర్కోకపోతే మూడో స్థానంలో నిలవాల్సిన పరిస్థితి కారు పార్టీకి ఏర్పడుతుందని చెబుతున్నారు. అయితే ఏప్రిల్ 27 పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా వరంగల్ లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ ద్వారా అయినా పార్టీకి టార్గెట్ పార్టీ ఏంటి, మళ్లీ అధికారంలోకి రావాలంటే ఎలాంటి వ్యూహంతో సాగాలన్న స్పష్టత గులాబీ బాస్ ఇవ్వాలని కోరుతున్నారు. ఇలాగే బీజేపీ విషయంలో మౌనం పాటిస్తే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆపార్టీకి అడ్డుకట్ట వేయడం కష్టమని ఇది రాజకీయంగా పెద్ద దెబ్బ అవుతుందని, ఆ తర్వాత గులాబీ పార్టీ నుండి కమలం పార్టీకి నేతలు వలస వెళ్లే అవకాశం లేకపోలేదని విశ్లేషిస్తున్నారు.

## బొగ్గు బిలియన్ ఘనతపై కిషన్‌రెడ్డి ట్వీట్‌కు ప్రధాని రీట్వీట్



-మొదటిపేజీ తరువాయి

ఇది పరిష్కారం చూపుతుంది. ఆర్థిక వృద్ధిని పెంచడంతో పాటు ప్రతి భారతీయుడికి ఉజ్వల భవిష్యత్తును ఇస్తుంది. మోదీ నాయకత్వంలో గ్లోబల్ ఎనర్జీ లీడర్‌గా భారత్ ఎదుగుతోంది అని కిషన్‌రెడ్డి ట్వీట్‌లో పేర్కొన్నారు. అయితే ఈ ట్వీట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ రీట్వీట్ చేశారు. ఇది దేశం గర్వించదగ్గ విషయమన్న ప్రధాని మోదీ.. ఎనర్జీ అవసరాలను తీర్చడానికి మన సొంత కాళ్లపై నిలబడుతున్నామని చెప్పారు. కరెంట్ ఉత్పత్తితో పాటు వివిధ ఫ్యాక్టరీలలో బొగ్గును వాడతారన్నది తెలిసిందే. 2023%–%24 లో 99.78 కోట్ల టన్నుల బొగ్గును ఇండియా ఉత్పత్తి చేయగా, 2024%–%25 లో 108 కోట్ల టన్నులను ఉత్పత్తి చేసింది.

## సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తాం

-మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారం చేపట్టడం తథ్యమని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్ఘాటించారు. శనివారం ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లో జరిగిన రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ నేతల సమావేశంలో ఆయన కీలక కామెంట్లు చేశారు. బెల్లం ఉన్న దగ్గర ఈగలు వస్తాయి. అలాగే సిరిసంపదలు ఉన్న తెలంగాణకు దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రామగుండంలో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి అంటూ కామెంట్ చేశారు. ఆనాడు బలవంతంగా ఆంధ్రాలో కలిపారు. తెలంగాణను ఇందిరాగాంధీ మోసం చేశారు. మోదీ నా మెడపై కత్తి పెట్టినా.. నేను వెనకడుగు వేయలేదు. ఈ నేలపై ఎవరూ శాశ్వతం కాదు. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవారు కాదు. కానీ, బీఆర్ఎస్ మాత్రం సింగిల్‌గానే అధికారంలోకి వస్తుంది.. ఇది ఖాయం అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టని హామీలు కూడా అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దే. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతు బంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండంలో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

## త్వరలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ల (జీపీఓ) నియామకం

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారుల (ఉఖూ) పోస్టులు మంజూరు చేశారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో 10,954 గ్రామ రెవెన్యూ అధికారుల పోస్టులు ఏర్పడ్డాయి. మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి మొదట ఆప్షన్స్ తీసుకుని, తరువాత నియామకాలు చేపట్టనున్నట్లు ఆర్థిక శాఖ తాజా ఉత్తర్వులలో పేర్కొంది. గత ఏడాది డిసెంబర్ 28 వరకు వీఆర్వోలు, వీఆర్ఏల పునరుద్ధరణకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేయాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.తెలంగాణలో మొత్తం 10,954 వరకు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న వీఆర్ఏ, వీఆర్వోలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఇతర శాఖల్లోకి బదిలీ చేసింది. ధరణి పోర్టల్ వచ్చాక, వారిని రెవెన్యూ శాఖ నుంచి ఇతర శాఖలకు బదిలీ చేశారు. అయితే మాజీ వీఆర్వో, వీఆర్ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**భూ భారతి చట్టంతో అమల్లోకి కొత్త విధానాలు**

తెలంగాణ ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాల్లో ధరణి రిజిస్ట్రేషన్ ని రద్దు చేస్తూ భూ భారతి చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టంలో భాగంగా వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను జీపీవో (గ్రామ పాలనా అధికారులు)గా తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ హయాంలో రెవెన్యూ శాఖలో సంస్కరణల పేరిట వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి భూములకు సంబంధించిన అనుమతులు ఇచ్చి రిజిస్ట్రేషన్లు కొనసాగించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని మళ్లీ తీసుకొస్తుంది. వీఆర్వో, వీఆర్ఏ స్థానంలో గ్రామ పాలన అధికారులను నియమించేందుకు పది వేలకు పైగా పోస్టులు మంజూరు చేసింది. ఈ పోస్టుల భర్తీకి సంబంధించి త్వరలోనే ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది

## మ్యాచ్ టికెట్ల దందా..
## ఉప్పల్ మెట్రో వద్ద బ్లాక్‌లో అ?మ్మకం


**ఉప్పల్:** నేటి నుంచి ఐపీఎల్ సీజన్–18 ప్రారంభం కానుంది. ఇక, రేపు హైదరాబాద్ వేదికగా రాజస్థాన్, %వా=ు% మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఉప్పల్‌లో ఐపీఎల్ మ్యాచ్ టికెట్లు బ్లాక్‌లో అమ్మడం కలకలం రేపింది.



ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను అమ్ముతున్న వ్యక్తిని శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి టికెట్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం.. ఐపీఎల్ సందడి వేళ ఉప్పల్‌లో ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌లు తిలకించేందుకు ఫ్యాన్స్ ఎంతో ఆశగా ఎదురుచూస్తుంటారు. మ్యాచ్ టికెట్స్ కోసం ఎగబడతారు. కానీ, కొందరు మాత్రం మ్యాచ్ టికెట్లను బ్లాక్‌లో అమ్మడం మరోసారి చర్చనీయాంశంగా మారింది. రేపు జరగబోయే %== ఎం వా=ు% మ్యాచ్ టికెట్లను ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద ఓ వ్యక్తి అ?మ్మడం కలకలం రేపింది. మెట్రో స్టేషన్ వద్ద భరద్వాజ్ అనే వ్యక్తి టికెట్లను అమ్మడం కొందరు గుర్తించారు. దీంతో, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఓటీ పోలీసులు అక్కడిని చేరుకుని భరద్వాజ్‌కు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం, అతడి వద్ద ఉన్న ఐపీఎల్ మ్యాచ్ టికెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో మ్యాచ్ టికెట్లను ఎక్కువ ధరకు అమ్ముతున్నట్టు పోలీసులు గుర్తించారు.

# ఇఫ్తార్ విందులతో ఐకమత్యం..





## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్,మార్చి 22** ఇఫ్తార్ విందులు ఐకమత్యానికి దోహదం చేస్తాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శనివారం శంషాబాద్ అహ్మద్ నగర్ లో మాజీ కౌన్సిలర్ మహమ్మద్ తాజా బాబా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు.అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందని వివరించారు.ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఉంటూ ఆ భగవంతుడిని ప్రార్థిస్తారని తెలిపారు.పవిత్ర రంజాన్ మాసంలో సర్వ మత సామరస్యతకు దోహదం అవుతుందని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ మహేందర్ రెడ్డి,ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏ ఎన్వైకే ఆధ్వర్యంలో జల దినోత్సవ కార్యక్రమం






**ప్రతి నీటి బొట్టు కాపాడుకోవాలి**

**జీవించడానికి జలమే ఆధారం,అందరూ నీటి సంరక్షణ కోసం పాటుపడాలి**

**యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ**

**ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ర్యాలీ**

**జల సంరక్షణపై విద్యార్థులకు చిత్ర లేఖన పోటీలు**

**రామాయంపేట,మార్చి22(సూర్యరేఖ)** ప్రజా జ్యోతి ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని రామాయంపేట మండలం దామరచెరువు గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు జల సంరక్షణపై చిత్రలేఖన పోటీలను ఎన్ వైకే సహకారంతో రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అత్యంత ప్రతిభతో జల సంరక్షణపై వివిధ రకాల చిత్రలేఖనలు చేశారు.విద్యార్థులకు బహుమతి ప్రధానం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ కో ఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రపంచం నిలవాలంటే నీరు ఎంతో అవసరమన్నారు. నీరు లేకపోతే ఏ ప్రాణి కూడా భూమిపై నివసించడం జరగదన్నారు.అందుకే ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి కాపాడుకోవాలని,అందుకోసం ప్రతి ఒక్కరూ పరిశుభ్రమైన నీటిని సేవించాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు శైలజ మాట్లాడుతూ..నీటి అవసరాలు భావితరాలకు అందించాలన్నారు. అందుకోసం నీటిని వృధా చేయకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కానీ విద్యార్థులు గ్రామంలో వీధివీధిన జల సంరక్షణపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.నీటి బొట్టును ఒడిసిపట్టు పూట చెరువులను తవ్వించాలని,జలమే జీవనం అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో విజేతలకు మెమోటోస్ ఎన్ వైకె ధ్రువపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, సంగీత,సుకన్య,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం స్టేషన్ దిశ తిరిగినట్టే




**ఖమ్మం :** తెలంగాణలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఖమ్మం రైల్వే స్టేషన్ కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా మెరుగుపడుతోంది. 19వ శతాబ్దంలో స్థాపించబడి.. హైదరాబాద్ - విజయవాడ రైలు మార్గం లో భాగంగా.. ఖమ్మం రైల్వే స్టేషన్ అనేక సంవత్సరాలుగా కీలకమైన మౌలిక సదుపాయాల కేంద్రంగా నిలిచింది. ఈ స్టేషన్.. దక్షిణ భారతదేశంలో ఉత్తర - దక్షిణ రైలు మార్గాల కలయికకు ఒక ముఖ్యమైన పాయింట్ గా మారింది. అలాగే.. ఈ ప్రాంతంలో గనుల రవాణా, ముఖ్యంగా సింగరేణి కాలరీల నుండి బొగ్గు రవాణా వంటి వాణిజ్య కార్యకలాపాలు ఈ స్టేషన్ ద్వారా జరుగుతుంటాయి.అయితే.. ప్రస్తుత అవసరాలను దృష్టిలో పెట్టుకుని.. ఖమ్మం రైల్వే స్టేషన్‌లో ఎన్నో మౌలిక సదుపాయాలు ఆవిష్కరించబడుతున్నాయి. రూ. 25.41 కోట్ల వ్యయంతో.. ఈ స్టేషన్‌లో ఏసీతో కూడిన వేచియుండు గదులు, మెరుగైన టాయిలెట్లు, 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్టులు, ప్రయాణికుల సౌకర్యానికి కొత్త ఆధునిక సదుపాయాలను కలిపేలా పనిచేస్తున్నాయి.ప్రస్తుత పునరాభివృద్ధి పనులు ఇప్పటికే 45 శాతం వరకు పూర్తయినట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కొత్త జనరల్ వెయిటింగ్ హాల్, రిటైరింగ్ గదులు, గోడల పనులు మొదలైన వాటి నిర్మాణాలు ప్రాముఖ్యత పొందాయి. వీటితో పాటు.. ప్లాట్ ఫారమ్ పై అదనపు కప్పు ఏర్పాటు.. సి.ఓ.పి నిర్మాణాలు, సౌకర్యాల పెంపుదల కూడా కొనసాగుతున్నాయి.ఇలాంటి ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి, ప్రజల సౌకర్యానికి మేలు చేకూర్చుతాయి. జాతీయ రైల్వే నెట్‌వర్క్ లో భాగంగా.. ఈ రైల్వే స్టేషన్లు కేవలం రవాణా కేంద్రాలుగా మాత్రమే కాకుండా.. ప్రాంతీయ వ్యాపార, వాణిజ్య, పర్యాటక కేంద్రాలుగా కూడా మారాయి. కావునా.. ఖమ్మం స్టేషన్ చుట్టు ఆర్థిక, సామాజిక, వాణిజ్య రంగాలలో ఎక్కువగా వృద్ధి జరగనుంది.ఈ ప్రణాళికను తేవడం.. భారతీయ రైల్వే పథకాల్లో మరొక గొప్ప అడుగు. ‘అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్’ కింద అన్నివర్గాల ప్రయోజనాలకోసం తీసుకోబడిన ఈ చర్యలు.. రైల్వే ప్రయాణాలను మరింత సౌకర్యవంతంగా, సమర్థవంతంగా చేయడం కోసం పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు.. ప్రజల జీవన ప్రమాణాలను కూడా పెంచనున్నాయి.

## ప్రగతికాలనీ ఆర్యన్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే..




**రాజేంద్రనగర్,మార్చి 22** విద్యార్థి దశ నుంచే విద్య ఔన్నత్యాన్ని తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రగతికాలనీ ఆర్యన్ స్కూల్ చైర్మెన్ మహేందర్ రెడ్డి,ప్రిన్సిపల్ సచిన్ జైస్వాల్,లు అన్నారు.శనివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రగతికాలనీ ఆర్యన్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్లో ‘కంగ్రాట్స్ బడ్డీ హాలో ప్రైమరీ ప్రోగ్రాం’ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ...కష్టపడి చదువుకున్న వారు ఉన్నత శిఖరాలను అధిరోహించడం తథ్యమని అన్నారు.చదువుకుంటే సమాజంలో గౌరవం,హోదా లభిస్తుందని వివరించారు.అలాంటి విషయాలను విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతూ ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నర్సరీ,ఎల్కేజీ, యూకేజీ చిన్నారులు నృత్యాలు చేస్తూ అందరినీ అలరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సీనియర్ అడ్వొకేట్ హైకోర్టు రాధిక ఠాగూర్,డైరెక్టర్ రమాదేవి మహేందర్ రెడ్డి,ప్రిన్సిపాల్ సచిన్ జైస్వాల్, టీచర్స్ ప్రియాంక కులకర్ణి, వాణి, రేఖ, ముక్త,దీపిక, శ్యామల,చిన్నారుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కొరకు కేంద్రంపై ఒత్తిడి తేవాలి:

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య**



**హైదరాబాద్ :** తెలంగాణ బీసీ బిల్లుకు అఖిలపక్ష మద్దతు కోసం భవిష్యత్ కార్యాచరణ రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసే బాధ్యత మీది ఉద్యమించే బాధ్యత మాది, గుజ్జ సత్యం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని చేసిన తీర్మానం పార్లమెంటులో ఆమోదం పొందేలా భవిష్యత్ కార్యాచరణ కోసం కాచిగూడ లోని అభినందన్ గ్రాండ్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు, మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేది రాష్ట్ర కమిటీనా? జాతీయ నాయకత్వమా?


**సొంత పార్టీ నేతలపై మరోసారి రాజాసింగ్ ఘాటు వ్యాఖ్యలు**

**హైదరాబాద్ :** రాష్ట్రానికి త్వరలో కొత్త బిజెపి అధ్యక్షుడు వస్తాడని ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు. కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేది రాష్ట్ర కమిటీనా? జాతీయ నాయకత్వమా? అని ప్రశ్నించారు. మరోసారి సొంత పార్టీ నేతలపై రాజాసింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కొత్త అధ్యక్షుడిని జాతీయ కమిటీ నిర్ణయిస్తే బాగుంటుందని.. రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తే కొత్త అధ్యక్షుడు రబ్బర్ స్టాంప్‌గానే ఉంటారని ఎద్దేవా చేశారు. గతంలో చేసిన అధ్యక్షుడు గ్రూప్ తయారు చేసి పార్టీకి నష్టం చేశారని.. కొత్త అధ్యక్షుడు కూడా అదే గ్రూప్‌ఇజం చేస్తే పార్టీకి మరింత నష్టమని ఆయన అన్నారు.ప్రస్తుతం మంచి నాయకుల చేతులు కట్టి పక్కన పడేశారని.. సీనియర్ నేతలకు స్వేచ్ఛ ఇస్తే తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తుందని పేర్కొన్నారు. కొత్త బిజెపి అధ్యక్షుడు సిఎంతో రహస్య భేటీలు నిర్వహించవద్దని అన్న ఆయన అది సీనియర్ నేతలు, కార్యకర్తల మనస్సులో మాట అని దాన్ని బయటపెడుతున్నట్లు తెలిపారు. పార్టీ నేతలకు చెప్పాలే గానీ, మీడియాకు చెప్పవద్దని కొందరు చెబుతున్నారని అన్నారు. పార్టీ పెద్దల దృష్టికి తెస్తే వినకపోతేనే ప్రజల ముందు పెడుతున్న అని తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయంలో సౌర విద్యుత్ వ్యవస్థను ప్రారంభం

**హైదరాబాద్ :** నగరంలోని కోటిలోని వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం (గతంలో మహిళల విశ్వవిద్యాలయ కళాశాల) తన క్యాంపస్‌లో 25 ఐచి సౌర విద్యుత్ వ్యవస్థ సంస్థాపనను ఏర్పాటు చేసి ప్రారంభించింది, ఇది స్థిరత్వం మరియు పునరుత్పాదక ఇంధన స్వీకరణ వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. ఇది డేటా సైన్స్, స్వల్పకాలిక కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను కూడా అందించింది. ఈ రెండు కార్యక్రమాలకు ఆహా టెక్ ఇండియా మద్దతు ఇచ్చింది.ఈ చొరవ పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గిస్తుందని భావిస్తున్నారు. సౌరశక్తి, దాని కార్యకలాపాలు మరియు స్థిరమైన భవిష్యత్తును సృష్టించడంలో దాని విస్తృత ప్రభావం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు నగరంలో అమలు చేసే సంస్థ యునైటెడ్ వే ఈరోజు విడుదల చేసిన ప్రెస్ నోట్ పేర్కొంది.డేటా సైన్స్‌లో మూడు నెలల ఇంటెన్సివ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన 55 మంది మహిళా విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేయబడ్డాయి. పాఠ్యాంశాల్లో పైథాన్ ప్రోగ్రామింగ్, డేటా అనలిటిక్స్ మరియు మెషిన్ లెర్నింగ్‌పై మాడ్యూల్స్ ఉన్నాయి, ఇవి ఆధునిక శ్రామిక శక్తికి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలతో పాల్గొనేవారిని సన్నద్ధం చేస్తాయి.ఈ పరివర్తనాత్మక చొరవను స్పాన్సర్ చేసినందుకు ఆహా టెక్ ఇండియాకు మరియు ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో వారి అమూల్యమైన మద్దతు కోసం యునైటెడ్ వే హైదరాబాద్‌కు విశ్వవిద్యాలయం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ ప్రయత్నాలు క్యాంపస్‌లో స్థిరత్వాన్ని పెంపొందించేటప్పుడు అత్యాధునిక జ్ఞానంతో విద్యార్థులను శక్తివంతం చేయాలనే నిబద్ధతను నొక్కి చెప్పారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వాటర్ షెడ్ ప్రాజెక్టులపై రెండు రోజుల జాతీయ సదస్సు



**రాజేంద్రనగర్,మార్చి 22** ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం,డాక్టర్ ఎం.చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు శనివారం రాజేంద్రనగర్ లోని విస్తరణ విద్యా సంస్థలో ప్రారంభం అయింది. ఈ సదస్సుని ఉద్దేశించి ఎన్ డీఎంఏ మాజీ వైస్ ఛైర్మన్,డాక్టర్ ఎం.చెన్నారెడ్డి,మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి మర్రి శశిధర్ రెడ్డి కీలకోపన్యాసం చేసారు.రానున్న రోజుల్లో నీటి భద్రతకి వాటర్ షెడ్ విధాన సక్రమ నిర్వహణే పరిష్కారమని ఆయన అన్నారు.జల నిపుణుడు స్వర్గీయ టి.హనుమంత రావు ప్రవేశ పెట్టిన చతుర్విధ జల ప్రక్రియ అత్యుత్తమైనదని ఆయన అన్నారు.ఈ ప్రక్రియని 2001 సంవత్సరంలో జహీరాబాద్ సమీపంలోని గొట్టిగారిపల్లిలో విజయవంతంగా అమలు చేసారని తెలిపారు. ఎకరానికి 5 వేల రూపాయలు ఖర్చు పెట్టి మూడు పంటలకి నీరు అందించగలిగారని..ఈ ప్రక్రియ ఇప్పటికీ విజయవంతంగా నడుస్తోందని శశిధర్ రెడ్డి తెలిపారు.వాటర్ షెడ్ కార్యక్రమం అమలులో క్షేత్ర స్థాయి సవాళ్ళు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని పీజేటీఏయూ పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఎం.బలరాం సూచించారు.రైతులని పూర్తిగా భాగస్వాములని చేసి వారికి నిరంతరం సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. నీటి సమర్ధ వినియోగంలో వాటర్ షెడ్ లది కీలక పాత్ర అని విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ ఇంజినీరింగ్ డీన్ కేవీ రమణా రావు అన్నారు.ఈ పథకం వల్ల సహజవనరుల పరిరక్షణ సాధ్యం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.నీటి సవాళ్ళని ఎదురుకోవడానికి సమష్టిగా పరిష్కారాలు కనుగొనాలని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కె.పురుషోత్తం రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్స్ అండ్ ఎన్విరాన్ మెంట్ సంచాలకులు డాక్టర్ కేపీ వాణి,వివిధ రాష్ట్రాలు, సంస్థల నుంచి వచ్చిన ప్రతినిధులు, గొట్టిగారి పల్లి గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మురికి కాలువ నిర్మించిన తర్వాత రోడ్డు వేయాలి..





**సంతకాలు సేకరించి మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేత..**

**రామాయంపేట,మార్చి 22 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి బైపాస్ రోడ్డులో డబుల్ బెడ్ రూమ్ వద్దకు వెళ్లడానికి బీటి రోడ్డు మంజూరు అయింది.ఈ పనులు రెండు మూడు రోజుల్లో ప్రారంభిస్తారని తెలుసుకున్న కాలనీ ప్రజలు సంతకాలు సేకరించి మున్సిపల్ అధికారులకు అందజేశారు.ఈ ప్రాంతం చెరువు దగ్గర ఉండటం వల్ల చెరువుల నుండి , వర్షాలు పడితే వర్షపు నీరు ఇండ్లలోకి వచ్చే పరిస్థితి ఉందన్నారు.ముందుగా సైడ్ డ్రెయిన్స్ నిర్మించిన తర్వాత రోడ్డు వేస్తే శాశ్వత పరిష్కారం ఉంటుందని కాలనీ ప్రజలు అన్నారు. ఒకవేళ ఇలా నిర్మించకుంటే మురికి నీరు వర్షపు నీరు ఇండ్లలోకి వచ్చే దుస్థితి ఉందన్నారు.తాము అభివృద్ధికి ఏమాత్రం వ్యతిరేకం కాదని కానీ సైడ్ డ్రయిన్స్ నిర్మించిన తర్వాత రోడ్డు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయమై సదర్ కాంట్రాక్టర్ ను అడిగితే తమకు కేవలం రోడ్డు నిర్మాణానికి మాత్రమే తనకు నిధులు వచ్చాయని, సైట్ డ్రీమ్స్ కు ఎలాంటి నిధులు రాలేదని కాంట్రాక్టర్ తెలిపారని వార్డు ప్రజలు అన్నారు.సైడ్ డ్రాయింగ్స్ వేయకుండా రోడ్డు వేయడానికి ప్రయత్నిస్తే అడ్డుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండి అస్నుద్దీన్, ఎండి. సల్మాన్, ఎస్.కె షకిల్,సయ్యద్ జియా,సయ్యద్ నాజర్ బాయ్,పల్లె పెంటయ్య, ఎరుకల పోచయ్య,పల్లె యాదగిరి,ఎరుకల మోహన్. శ్రీశైలం,పల్లె కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు,నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు..

**ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ ఏ.ఐ.ఎస్.ఏ. రాష్ట్ర అధ్యక్షులు అల్లి సాగర్ యాదవ్**

**బెల్లంపల్లి,మార్చి 22 (సూర్యరేఖ)** విద్యార్థులు నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని,ఏ చిన్న కార్యక్రమం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగడుగునా అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ ఏ.ఐ.ఎస్.ఏ. రాష్ట్ర అధ్యక్షులు అల్లి సాగర్ యాదవ్ అన్నారు.2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, ఐదు లక్షల విద్యా భరోసా కార్డు,స్కాలర్షిప్లు,ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తామని, అబద్ధపు హామీలు ఇచ్చి అధికారాలకు వచ్చారని ఆరోపించారు.వీటి కోసం బడ్జెట్ సమావేశాల్లో ఎటువంటి కేటాయింపులు లేకపోవడం శోచనీయమని,కాగా తాము అసెంబ్లీ ముట్టడి చేస్తామనే భయంతో ముందస్తుగా రాష్ట్ర వ్యాప్తంగా అర్ధరాత్రి పూట విద్యార్థి నాయకుల ఇళ్లపై దాడి చేసి, అరెస్టు చేసి నిర్బంధించడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో తమ పోరాటాలను ఆపలేరని అన్నారు.విద్యా రంగంపై సవితి తల్లి ప్రేమను విడనాడాలని,విద్యాశాఖ మంత్రి నియమించాలని, బడ్జెట్ ను సవరణ చేసి విద్యారంగానికి 20 శాతం నిధులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



## చిలుకానగర్ మజీద్ లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ జలీల్ పాషా



**ఉప్పల్,మార్చి 22 (సూర్యరేఖ)** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని చిల్కానగర్ మజీద్ లో శుక్రవారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ.జలీల్ పాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జలీల్ పాషా మాట్లాడుతూ...రంజాన్ మాసంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారని,దానధర్మాలు చేస్తారని పేర్కొన్నారు. పండుగ అనేది ఏ మతానికి,కులానికి సంబంధించినది అయినా కావచ్చు,దాని వెనుక అద్భుతమైన సందేశం ఉంటుందని తెలిపారు. అలాగే రంజాన్ పండుగ వెనుక కూడా మానవాళికి మంచి చేసే ఉద్దేశం ఉందని,ఇది క్రమశిక్షణను, దాతృత్వాన్ని,ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుందని స్పష్టం చేశారు.ముస్లింల మత గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెప్పుకుంటారని,అందుకే ఈ మాసం ముస్లింలకు అత్యంత పవిత్ర మాసం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షరీఫ్, అఫ్రోజ్ ,రాజేష్,కిరణ్, ఇర్ఫాన్, రఘు, షబ్బీర్, మనం, జంగయ్య అజ్మత్,రబ్బాని,మల్లేష్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి..

**కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు**



**రామంతపూర్,మార్చి 22(సూర్యరేఖ)** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు అధికారులకు సూచించారు.శనివారం డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ లో జరుగుతున్న సివరేజ్ పనులను కార్పొరేటర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...చివరేజ్ పనులు కొనసాగుతున్నప్పుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అధికారులకు సూచించారు.ఇందిరానగర్ లో సివరేజ్ పనులు పూర్తయితే ప్రజలకు డ్రైనేజీ సమస్య తీరుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రవీందర్,కిషన్ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.


## హనుమాన్ గుడికి నూతన బోరు మోటార్ అందజేసిన గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్



**బెల్లంపల్లి,మార్చి 22 (సూర్యరేఖ)** నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామ పంచాయతీలో ప్రతి ఏడాది హనుమాన్ దేవాలయంలో గ్రామ అంజన్న స్వామి భక్తులు మాలలు వేసుకొని కులమతాలకి అతీతంగా స్వాములంత ఒకే చోట ఉంటూ పూజలు నిర్వహిస్తారు.గత ఏడాది కాలంగా హనుమాన్ దేవాలయం వద్ద ఉన్న బోరు మోటార్ చెడిపోవటంతో హనుమాన్ భక్తులకి తీవ్ర నీటి సమస్య నెలకొందని గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ హరీష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.హనుమాన్ భక్తుల సౌకర్యం కొరకు వెంటనే స్పందించి “నూతన బోరు మోటార్, మోటార్” బోర్డు ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ...ఇట్టి సమస్యపై స్పందించి నూతన బోరు మోటార్ అందజేసిన బొమ్మెన హరీష్ గౌడ్ కి గ్రామ పెద్దలు,అంజన్న స్వామి భక్తులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి





## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మార్చి 22 (సూర్యరేఖ)**జిహెచ్ఎంసి ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్లతో కలిసి తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు కేటాయించమని వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ నియోజక వర్గంలోని చిల్కానగర్ డివిజన్లో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని స్ట్రాం వాటర్ డ్రైన్ పనుల కొరకు నిధులు కేటాయించాలని, స్ట్రాం వాటర్ డ్రైన్ సివరేజ్ పైప్ లైన్లు పూర్తయిన ప్రాంతాలలో సిసి రోడ్లు మంజూరు చేయాలని, అదేవిధంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో ఓపెన్ జిమ్,లు, ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురి కాకుండా ప్రహరీ గోడలకు నిధులు కేటాయించాల్సిందిగా కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన ప్రతిపాదించిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జరిపోతూల ప్రభుదాస్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# సమాజంలో సేవా దృక్పథం మరింత పెరగాలి





## ఎమ్మెల్సీ కోదండరాం

## పేద ముస్లింలకు రంజాన్ కిట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ కోదండరాం

**హైదరాబాద్,మార్చి 22 (సూర్యరేఖ)** సమాజంలో సేవా దృక్పథం మరింత పెరగాల్సిన అవసరం ఉందని,దాని ద్వారా దేశంలో పేదలకు అండగా ఉండే అవకాశం ఉంటుందని శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయ పడ్డారు. అల్.హజ్ సయ్యద్ మథర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించు కొని ఏర్పాటుచేసిన రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ...ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ చేస్తున్న సేవా కార్యక్ర మాలను అందరూ స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృత పరచాలని సూచించారు.పవిత్రమైన రంజాన్ మాసంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా దేవుడు సహాయం చేసిన వారిని ఆశీర్వదిస్తాడని అభిప్రాయపడ్డారు. సయ్యద్ మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ మాట్లాడుతూ...నగరంలోని వివిధ బస్తీలలో నివాసం ఉంటున్న పేద ముస్లిం ల కు సహాయం అందించడం సంతోషాన్నిస్తుందని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తు న్న రంజాన్ కిట్ల పంపిణీకి తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అండదండలు అందిస్తున్నారని, ఆయనకు పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం.నరసయ్య మాట్లాడుతూ... కరోనాకాలం నుంచి ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని,రానున్న కాలం లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. తెలంగాణ జన సమితి నగరంలోని వివిధ బస్తీలలో పేదలకు అండగా ఉంటుందని శనివారం రంజాన్ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టడమే నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గోపగాని శంకర్రావు,బైరి రమేష్, పల్లె వినయ్ యువ జన జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సలీం పాష, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్,బీసీ జన సమితి అధ్యక్షుడు జస్వంత్ కుమార్,లీగల్ సెల్ కన్వీనర్ ఇస్మాయిల్,నగర ఉపాధ్యక్షులు మధు జయపాల్ రెడ్డి, లక్ష్మణ్,నగర నాయకులు మెరుగు శ్రీనివాస్ యాదవ్, రసూల్, రమేష్, సుధాకర్, భాష, మాణిక్యం, నాగభూషణం జోరుద్దీన్, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..





**నిజాంపేట,మార్చి22(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి అన్ని తరగతుల్లో విద్యాబోధన అందించారు. వీరిలో ప్రధానోపాధ్యాయులుగా సింధు, డీఈవోగా నవదీప్ గౌడ్, ఎంఈఓగా సాత్విక్,లు ఉన్నారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ మాట్లాడు తూ... పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు చక్కటి విద్యనందించారని తెలిపారు.ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వినోద్,శ్రీలత,రాజేందర్,శ్రీకాంత్ గౌడ్,శ్రీనివాస్, ఇంతియాజ్ భాను,బాల్ లక్ష్మి, ప్రమీల,తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ మనందరి బాధ్యత..ఇంకుడు గుంతలను పర్యవేక్షించుకోవాలి..

### హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్






**ఉప్పల్,మార్చి 22(సూర్యరేఖ)** నీటి సంరక్షణ మనందరి బాధ్యత అని హబ్సిగూడ కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పేర్కొన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని వసంతవిహార్ కాలనీలో ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఇంకుండు గుంతలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి ఇసుక,కంకర,వేసి వర్షపు నీరు,భూగర్భంలోకి వెళ్లేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కాలనీవాసులకు సూచించారు. రానున్న రోజుల్లో వర్షపు నీరు భూమిలోకి సాఫీగా వెళ్లేందుకు ఇంకుండు గుంతలను నిర్మించుకోవాలని, నీటి సంరక్షణ మన అందరి బాధ్యత అన్నారు.ప్రతి నీటి బిందువు - మన ఆత్మబంధువు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం రజినీకాంత్,ఏ.ఈ.శ్రీలత,బిజెపి నాయకుల సంజయ్ పటేల్,రంగ రవి,హేమంత్ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం..



**నిజాంపేట,మార్చి 22 (సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ చేపట్టిన అనంతరం పాఠశాలలో నీటి వినియోగం గురించి విద్యార్థులతో మాట్లాడి ఉపన్యాస పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.బాలవికాస సంస్థ నుండి గ్రామంలో గత 12 సంవత్సరాలుగా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందిస్తూ ప్రజల ఆరోగ్యానికి కాపాడుకుంటున్నామన్నారు. జలమే జగతికి మూలఆధారం జలమే,ప్రగతికి ప్రణాధార జలమే మనకు ఆహారం,జలమే మనకు ఆరోగ్యం,జలాన్ని మనం రక్షిస్తే,జలం మనం రక్షిస్తుంది.నీరు కలుషితం కాకుండా నీటి స్వచ్ఛతను పెంచాలని తెలిపారు.నీటిని పొదుపుగా వాడాలి ఉన్న నీటిని కాపాడాలి.త్రాగునీరు సాగునీరు బాధలన్నీ అరికట్టుటకు యువత ముందడుగు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గయ్య ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,లలిత,సురేందర్,బాలవికాస సూపర్వైజర్ పరుశురాం,జోనల్ డైరెక్టర్ జేడి తిరుపతి గౌడ్,దుబాసి సంజీవ్,పాగాల ఎల్లం యాదవ్,బాలవికాస కమిటీ సభ్యులు మెట్టువెంకటట్, శ్రీనివాస్ దేవరాజు,నరేష్,తదితరులు పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లా బిజెపి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పంతంగి రాజభూపాల్ గౌడ్



**తుర్కయంజాల్,మార్చి 22 (సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లా బీజేపీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైనందుకు తుర్కయంజాల్ బిజెపి శాఖ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చి గళ్ళ రమేష్ , మున్సిపాలిటీ అధ్యక్షులు నరసింహారెడ్డి,సహకార బ్యాంకు వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి,కందాల బల్దేవ్ రెడ్డి,అర్జున్ గౌడ్,బండారి రణధీర్ రెడ్డి,నక్క రవీందర్ గౌడ్,యంజాల శ్రీనివాస్ రెడ్డి,కొంతం బల్ రెడ్డి, కొమిరిశెట్టి బిక్షపతి,కోలన్ రవీందర్ రెడ్డి,మల్లెల రమేష్ బాబు,రంగారెడ్డి,సురేష్ ,జంగయ్య,సురేష్ సాగర్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి గ్రూపు రాజకీయాలే ఆటంకం







**అసంపూర్ణంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు..**
**రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు..**

**నిజాంపేట,మార్చి 22 (సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలకు వెళ్లే ప్రధాన రోడ్డుకు సిసి రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.ఇది ఇలా ఉండగా పార్టీలోనే గ్రూప్ రాజకీయాలు ప్రారంభమైనాయి.ఒక వర్గం నాయకులు ప్రాథమిక,ఉన్నత పాఠశాలలకు వెళ్లే దారిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఏర్పాటు చేద్దామని,రోడ్డుకు సంబంధించిన మెటీరియల్ ను డంపు చేయగా ఆ రోడ్డు వేయవద్దని మరో వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కాంట్రాక్టర్ కు ఫోన్లు చేసి పనులను ఆపివేయాల్సిందిగా డిమాండ్ చేశారు.సిసి రోడ్డు వేద్దామని ఉన్న పాత రోడ్డును పెకిలించగా రోడ్ అంత అద్వానంగా మారడంతో స్కూలుకు వెళున్న విద్యార్థులు కింద పడుతున్న సంఘటనలను జరుగుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన గురవుతున్నారు. గ్రామంలోని అభివృద్ధిని అధికారంలో ఉన్నవారే గ్రూపులుగా విడిపోయి అభివృద్ధికి ఆటంగా కలిగిస్తున్నారని పలువురు బహిరంగనే చర్చించుకుంటున్నారు.ఇట్టి విషయంపై స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఈ విధంగా స్పందిస్తారో అని నిజాంపేట ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో ఆత్మీయ సమ్మేళనం







**బెల్లంపల్లి,మార్చి 22 (సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో శనివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం అంబరాన్నంటింది. విద్యార్థుల ఆటపాటలతో అధ్యాపకుల స్ఫూర్తి మాటలతో ఆకట్టుకుంది.విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం కోసం కళాశాల మైదానంలో షామియానా,సౌండ్ సిస్టం ఏర్పాటుచేసి గెట్ టుగెదర్ ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మంచి భవిష్యత్తు పొందాలి. డిగ్రీ చదువు పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులు మంచి భవిష్యత్తును పొందే విధంగా కష్టపడాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు.డిగ్రీ పై చదువులు కూడా చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. కాగా,ఇటీవల కళాశాల నుంచి అవార్డు అందుకున్న గజెల్లి మోహన్,తెలుగు సదస్సులో పాల్గొన్న టి.రేణుబాబుగౌడ్, లను ప్రిన్సిపాల్ సత్కరించారు. ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. నెహ్రూ యువ కేంద్రం-మానవ వనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ప్రగతి యూత్ అసోసియేషన్ సమన్వయంతో క్లస్టర్ లెవెల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఆ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్, ప్రతినిధి సంజీవ్, ప్రిన్సిపల్ శంకర్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు మెడల్స్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు,కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షుడికి ఘన సన్మానం





**రాజేంద్రనగర్,మార్చి 22** రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షుడిగా నియామకమైన శంషాబాద్ మండలానికి చెందిన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను శనివారం భాజపా రాష్ట్ర మహిళా నాయకురాలు కొమిరెడ్డి ఉమామహేశ్వరి రెడ్డి, మహిళ నాయకురాలు దీపా,శ్రీ లలిత,లు రాజ్ భూపాల్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజే సారు.ఈ సందర్భంగా పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ... జిల్లాలో భారతీయ జనతా పార్టీని తిరుగులేని శక్తిగా మార్చేందుకు పనిచేస్తానని తెలిపారు.

## బీఆర్ఎస్వీ నేతల అక్రమ అరెస్టులు..

**ప్రతిపక్షాలపై దృష్టి పెట్టకుండా ప్రజాసమస్యలపై దృష్టి సారించండి..**
**బీఆర్ఎస్వీ మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్**




**నిజాంపేట,మార్చి22(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్,ని నిజాంపేట పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ నుండి ఎలాంటి సమాచారం లేకుండానే కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. ప్రతిపక్షాల నాయకుల మీద దృష్టి పెట్టకుండా ప్రభుత్వ పాలనపై దృష్టి సారించాలన్నారు.ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ బుద్ధి తెచ్చుకొని ఈ అక్రమ అరెస్టులకు పాల్పడకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సంవత్సర కాలంలోనే తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని రానున్న రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం పక్కా అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోయిని కొమురయ్య ఇకలేరు..



**బెల్లంపల్లి,మార్చి 22(సూర్యరేఖ)** మలిదశ తెలంగాణ ఉద్యమంలో బెల్లంపల్లి ప్రాంతం నుంచి తనదైన పాత్ర పోషించిన నాయకులు బోయిన కొమురయ్య శనివారం తెల్లవారుజామున అనారోగ్య కారణాలతో మంచిర్యాలలో మరణించారు.అనేక విద్యార్థి ఉద్యమాలలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున 1995లో బెల్లంపల్లి పట్టణ ప్రజలకు,కార్మికులకు సింగరేణి యజమాన్యంత కార్మికుల పక్షాన నిలబడి సింగరేణి యాజమాన్యంతో రాజీలేని పోరాటాలు చేశారు. బెల్లంపల్లి పట్టణ తెలుగు దేశం పార్టీ తరపున వారికి సంతాపం తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.తెలంగాణ మలిదశ ఉద్యమం సమయంలో కెసిఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీలో నాయకునిగా ఉండి ఈ ప్రాంతంలో తెలంగాణ ఉద్యమాన్ని పరిగెత్తించారు.బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గా పనిచేసిన బోయిన కొమరయ్య మృతి వార్త బెల్లంపల్లిలో అతని సన్నిహితులను,అతనితో కలిసి పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులను నివ్వర పరిచింది.సింగరేణి యూనియన్ నాయకులు, వివిధ పార్టీల నేతలు పి.మనిరామ్ సింగ్ టిఎన్ టియు సి రాష్ట్ర కార్యదర్శి గద్దల నారాయణ, టిఎన్టియుసి ఉపాధ్యక్షులు బుల్లు మల్లయ్య,పట్టణ ఉపాధ్యక్షులు చింతల రమేష్,ఓ.జీవరత్నం,గంగాధర్ గౌడ్,ఎండి. హాసన్, జి.తిరుపతి కొత్తూరు నారాయణ బి సత్యనారాయణ, ఎం.గోపాల్, జె.కర్ణాకర్ కే.మల్లేష్, సంతాపం తెలియజేశారు

## పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కరీంనగర్ ముకారాంపురం లోని ప్రభుత్వ పురాతన పాఠశాల, వాణినికేతన్ పాఠశాల, మంకమ్మతోట లోని ధన్గర్ వాడి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపా యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యూలేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన అనంతరమే అనుమతించాలని తెలిపారు.పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి.**



**తుర్కయంజాల్,మార్చి 22(సూర్యరేఖ)** డాక్టర్ భట్టు వెంకన్న ప్రజా కవి గాయకులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ కోశాధికారి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఏఐసిసి న్యూఢిల్లీ నేతలతో భేటి అయ్యారు.అమరవీరుల బలిదానాలతో కవులు కళాకారుల ఉద్యమ నిరసన పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఉద్యమకారులకు తెలంగాణ పోరాటంలో అమరులైన కుటుంబాలకు కనీసం నిలువ నీడ లేకుండా అంధకారంలో బ్రతుకు జీవుడా అంటూ జీవిస్తున్నారని ప్రజాకవి గాయకుడు ఏఐబియస్.యస్ జాతీయ కోశాధికారి డాక్టర్ భట్టు వెంకన్న నేతృత్వంలో కొంతం యాదిరెడ్డి టీయూపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుల బృందం ఏఐసీసీ జాతీయ సెక్రటరీ కో ఆర్డినేటర్ ఐ యన్ టీయూసి అంజద్ కి 10 వ జన్పత్ న్యూఢిల్లీ వేదికగా భేటీ అయ్యారు. ఉద్యమకారుల కన్నీళ్లను కష్టాలను ఎల్ ఓపి లోక్ సభ రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువెళ్లి తెలంగాణ ఉద్యమకారులను 250 గజాలతో కూడిన పక్కా గృహాలను నిర్మించి ఇవ్వాలని,వృద్ధులైనటువంటి వారి కుటుంబాలను గుర్తించి తగిన పారితోషికంతో పాటు కళాకారులకు పెన్షన్లు ఇచ్చే విధముగా రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లాలని డాక్టర్ భట్టు వెంకన్న కొంతం యాదిరెడ్డి బృందం కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతలను కోరారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ...ఇందిరమ్మ రాజ్యంలో ఆనాడు ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించారని,అలాంటి రాజ్యమే మళ్ళీ తెలంగాణలో వచ్చిందని,ప్రజలు ఎంతో ఆనందంతో ఉన్నారని కేవలం కళాకారులకు మాత్రం నిరాశ నిస్పృహలు మిగిలిపోయాయని జాతీయ నేతలకు వివరించారు యాదిరెడ్డి మాట్లాడుతూ...మా అన్న వెంకన్న సహాయంతో ఇంతదూరం న్యూ ఢిల్లీకి వచ్చి మిమ్మల్ని కలుసుకొని ఉద్యమకారుల ఫోరం తరపున మా ఆవేదనను, మాకు రావలసిన మా హక్కులను మీకు తెలియపరిచే అవకాశం ఇచ్చిన వెంకన్నకు ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుల కొరకు ఈ ఫోరంను స్థాపించి ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నామని, మాపై అనేక కేసులను పెట్టారని ఇప్పటికీ ఆ కేసులు కోర్టల చుట్టూ తిరుగుతూనే ఉన్నామని యాదిరెడ్డి వాపోయారు. అలాంటి మా ఉద్యమకారులకు కవులకు కళాకారులకు ఆనాడు రాహుల్ గాంధీ అన్ని విధాల ఆదుకుంటామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సతీష్,మహారాష్ట్ర,ఉత్తర ప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కిటెక్ట్‌లు, ఇంజనీర్‌లకు ‘బిల్డ్‌నౌ’ డీసీఆర్ పై శిక్షణ





**భవనాల రూపకల్పన,అనుమతుల ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు ‘బిల్డ్‌నౌ’ డీసీఆర్ దోహదపడుతుంది..**
**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్**

**రాజేంద్రనగర్,మార్చి 22** తెలంగాణ ప్రభుత్వం ఫాస్ట్ డ్రాయింగ్ స్క్రూటినీ సిస్టమ్ కోసం అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతతో కూడిన యూనిఫైడ్ సింగిల్ విండో సిస్టమ్‌ను అమలుకు ‘బిల్డ్‌నౌ’ కార్యక్రమాన్ని ప్రారంభించింది.ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో రూపొందించిన ఫాస్ట్ డ్రాయింగ్ స్క్రూటిని సిస్టం ద్వారా భవన నిర్మాణ అనుమతుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.ఇది అన్ని భవనాల అనుమతుల కోసం ఒక రాష్ట్రం ఒకే ఇంటర్‌ఫేస్ సిస్టాన్ని కలిగి ఉంటుంది.ఏఐ ఆధారిత కొత్త విధానం వేగంగా, పారదర్శకంగా భవన అనుమతుల ప్రక్రియకు తోడ్పడుతుంది.‘బిల్డ్‌నౌ’ అప్లికేషన్ ప్రాసెసింగ్ సమయాన్ని తగ్గించే అధునాతన సాంకేతికత గల అత్యంత వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూటిని సిస్టంలో ఒకటిగా రూపొందించబడింది. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే. రవికుమార్,టౌన్ ఫాలింగ్ ఏసిపి శ్రీధర్ ఆధ్వర్యంలో ‘బిల్డ్‌నౌ’ డీసీఆర్ పై లైసెన్స్ గల ఆర్కిటెక్ట్‌లు,ఇంజనీర్‌లకు హ్యాండ్స్ ఆన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇట్టి శిక్షణ కార్యక్రమంలో ‘బిల్డ్‌నౌ’ డి.సి.ఆర్ వ్యవస్థపై ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడంతో పాటు భవన అనుమతుల ప్రక్రియలో క్రియేషన్ ఆఫ్ టెంపులేట్స్, లేయర్లు,వివిధ ఎంటిటి లను రూపొందించడం గురించి అవగాహన కల్పించారు.ఇది ఆర్కిటెక్‌లు,ఇంజనీర్లకు తమ ప్రాజెక్టులను నిబంధనల మేరకు రూపొందించేందుకు ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.‘బిల్డ్‌నౌ’ అప్లికేషన్ బృందం ఇట్టి శిక్షణ కార్యక్రమంలో డీసీఆర్ వ్యవస్థపై వివరణాత్మక ప్రదర్శన అందించడంతో పాటు డీసీఆర్ పోర్టల్ లో డ్రాయింగ్ తయారీ ప్రక్రియను వివరణాత్మకంగా వివరించారు. శిక్షణలో భాగంగా తలెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే. రవికుమార్ మాట్లాడుతూ. ఇట్టి శిక్షణ కార్యక్రమం భవనాల రూపకల్పన, అనుమతుల ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు దోహదపడుతుందని అన్నారు. ప్రామాణిక నిర్మాణ నిబంధనల మేరకు ప్రాజెక్ట్ లు,డ్రాయింగ్ లను ప్రణాళిక బద్దంగా రూపొందించేందుకు ఆర్కిటెక్ట్ లు,ఇంజనీర్లకు ఇట్టి శిక్షణా ఉపయుక్తమవుతుందన్నారు.ఫాస్ట్ డ్రాయింగ్, స్క్రూటిని సిస్టం కోసం అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక విధానం ద్వారా భవన నిర్మాణ అనుమతులు వేగవంతంగా పూర్తవుతాయని తెలిపారు.ఇట్టి శిక్షణను పూర్తిగా అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఆర్కిటెక్ట్ లు, ‘బిల్డ్‌నౌ’ అప్లికేషన్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ సొంత ఖర్చుతో పెద్ద చెరువు కట్టపై మట్టి కుప్పలు,పిచ్చి కంపచెట్లు తొలగింపు..

**పనులను పర్యవేక్షించిన బీఆర్ఎస్ నాయకులు**



**నాచారం,మార్చి 22 (సూర్యరేఖ)** హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువుకు ఇందిరానగర్ వైపు చెరువు కట్టపై చాలా కాలంగా విపరీతంగా పెరిగిన కంప చెట్లు,పిచ్చి మొక్కలతో మట్టి కుప్పలతో చెరువు కట్ట పూర్తిగా చీకటి మయంగా మారిపోయింది.ప్రతిరోజు ఉదయం సాయంత్రం వాకింగ్ కు వెళ్లే వారికి అలాగే చెరువు కట్ట మీది నుండి చిల్కానగర్ వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఇదే విషయమై అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన స్పందించకపోవడంతో శనివారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తన సొంత ఖర్చులతో మట్టి కుప్పలు,పిచ్చి మొక్కలను కంపచెట్లను తొలగించే పనులను చేపట్టడం జరిగింది.ఈ పనులను బీఆర్ఎస్ నాయకులు విట్టల్ యాదవ్ దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాదగిరి,పరమేష్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఏసిపికి వినతి పత్రం అందజేసిన జయంతోత్సవాల కమిటీ సభ్యులు..

**మహనీయుల జయంతి ఉత్సవాలకు బందోబస్తును ఏర్పాటు చేయాలి..**




**రాజేంద్రనగర్,మార్చి22(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించనున్న నేపథ్యంలో సహకరించాలని రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ 2025 సభ్యులు రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ కోరారు.ఈ మేరకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. దీంతోపాటు రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందించారు ఏప్రిల్ 5వ తేదీన జగ్జీవన్ రామ్ జయంతి,ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను బిజెఆర్ చౌరస్తాలో (అరాంఘర్) నిర్వహించినట్లు తెలిపారు.ఈ మేరకు పోలీసులను కలిసి సహకరించాలని కోరినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు.జయంతి ఉత్సవాల కార్యక్రమాల రోజు మంత్రులు,స్పీకర్ వచ్చే అవకాశం ఉన్నందున తగిన బందోబస్తును ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు.ఈ మేరకు స్పందించిన పోలీసులు జయంతి ఉత్సవాలు జరిగే స్థలాలను ప్రత్యక్షంగా తామే పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం,పోయిల జీవన్ దాస్,దాసరి రమేష్,మంగళారం శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు పంభాల రాజు,కూచూరి నర్సింగ్ రావు,ఎడ్లకాడి చంద్రశేకర్ తదితరులు ఉన్నారు.

## రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

**-రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ**



**కామారెడ్డి,మార్చి22(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవా వర్మ అన్నారు.శనివారం హైదరాబాద్ లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్ఫరెన్స్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మానవసేవ మాధవసేవ అనే నినాదంతో రోటరీ క్లబ్ సేవలు చేస్తున్న తీరు అభినందనీయమని ప్రపంచవ్యాప్తంగా పోలియోను అంతమొందించడంలో రోటరీ క్లబ్ పాత్ర మరువలేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాకు చెందిన ఎలెక్ట్ అసిస్టెంట్ గవర్నర్ ఆర్కే డిగ్రీ కళాశాల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుని నాయకత్వంలో జిల్లాలో బిజెపిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతాం





రంగారెడ్డి రూరల్ జిల్లా నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,మార్చి 22** రంగారెడ్డి రూరల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ సారథ్యంలో పార్టీ మరింత బలోపేతం కావడం ఖాయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ తోకల శ్రీనివాస్ రెడ్డి,మహేశ్వరం ఇంచార్జ అందేలా శ్రీరాములు అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి పార్టీ తరపున పనిచేస్తూ బలోపేతం చేసేందుకు అందరూ సమన్వయంతో పని చేస్తామని వారు వివరించారు.రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన పంతంగి రాజభూపాల్ గౌడ్ ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి, అందెల శ్రీరాములు,రాజగోపాల్ గౌడ్ ను శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీ ప్రజల్లో రోజురోజుకు ఆదరణను పెంచుకుంటూ ముందుకు సాగుతుందని అన్నారు.గత బీ ఆర్ఎస్ పాలనతో ప్రజలు సంతృప్తిగా లేరని, ఏడాది కాలంలో కాంగ్రెస్ సైతం ప్రజలకు మొండిచేయే చూపిందని మండిపడ్డారు.రంగారెడ్డి జిల్లాలో పార్టీ మరింత బలాన్ని ఉంచుకొని ఉందని అన్నారు.అందులో భాగంగానే పంతంగి రాజభూపాల్ గౌడ్ బిజెపి అధ్యక్షునిగా నియమితులు కావడం జరిగిందని వివరించారు. ఆయన నాయకత్వంలో జిల్లాలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా శ్రమిస్తామని అన్నారు.మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతోపాటు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడాన్ని ఎప్పటికపుడు ఎండగడుతున్నాం.. రోజు రోజుకు బీజేపీకి ఆదరణ పెరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షులు అడికే జనార్దన్,సీనియర్ నాయకులు రావుల భాస్కర్, నవారు మురళీధర్ రెడ్డి,బబ్లు, మన్మోహన్ రెడ్డి, పి.శంకర్ రెడ్డి,అమరేందర్ రెడ్డి, పలు డివిజన్ల యువ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి





రోడ్డు ప్రమాదాల నివారణపై అన్ని స్థాయిల అధికారులు మరింత దృష్టి సారించాలి..

సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి..

జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్,మార్చి 22(సూర్యరేఖ)** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పోలీస్ అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారి క్రైమ్ మీటింగ్ సమావేశాన్ని శనివారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి వాటి సంఖ్యను తగించేలా కృషి చేయాలని అన్నారు. నేర నియంత్రణలో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో, గ్రామాలలో,సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా రాత్రి పూట గస్తి బీట్‌లు,పెట్రోలింగ్ నిర్వహించాలని 100 కాల్ కి వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందజేయలాని అన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మహేందర్,మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్, తూప్రాన్ డిఎస్పి వెంకట రెడ్డి,రామయంపేట్ సీఐ వెంకటరాజ గౌడ్,మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, తూప్రాన్ సీఐ రంగ కృష్ణ,నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్,ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తులిప్స్ గ్రాండ్ హొటల్లో టాస్క్ ఫోర్స్ తనిఖీలు



**తుర్కయంజల్,మార్చి22(సూర్యరేఖ)** హొటళ్లు,రెస్టారెంట్లు వినియోగదారులకు అందించే ఆహార పదార్థాలలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ బృందం స్పష్టం చేసింది.శనివారం తులిప్స్ గ్రాండ్ హొటల్‌లో టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించారు.ఈ మేరకు వంట చేసే ప్రదేశాన్ని,నిల్వ ఉంచిన ప్రాంగణం,పరిశుభ్రంగా లేదని టాస్క్ ఫోర్స్ బృందం గుర్తించింది.వంట చేసే ప్రదేశంలో డెస్ట్ బిన్ తెరచి ఉంచడం వల్ల ఈగల దోమలకు పరిశుభ్రంగా లేకపోవడం,స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన పుట్టగొడుగులు,కీటకాలు సోకిన ఐస్ క్రీములు,గసగసాలు ఉన్నట్టు గుర్తించారు.ఫ్రిడ్జ్ లో ఎక్కువసేపు నిల్వ ఉంచిన మాంసం పూర్తిగా కుళ్ళిపోయినట్లు,వంట గదిలో సరైన డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం,వంటకు వాడే నూనెను పదే పదే వాడడం గుర్తించారు.తెగుళ్ల నియంత్రణ,ఇతర రికార్డులు ఎఫ్బి ఓ అందుబాటులో లేనట్లు గుర్తించారు.మొత్తం చెడిపోయిన మాంసం 90 కిలోల కు పైగా,కుళ్లిపోయినట్లు గుర్తించారు.ఐస్ క్రీమ్ లు 2500 విలువైనగా,పుట్టగొడుగులు 10ఫికేటిలో ఉన్నట్లు గుర్తించారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో జయచంద్ర రెడ్డి



**చేగుంట,మార్చి22(సూర్యరేఖ)** చేగుంట తహశీల్దార్ కార్యాలయాన్ని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రరెడ్డి తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం కార్యాలయంలో ఉన్న అన్ని రిజిస్టర్ లను,ధరణి అప్లికేషన్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ ఆదేశానుసారం కార్యాలయంలో ఉన్న అన్ని రిజిస్టర్లను జాగ్రత్తగా పెట్టి,ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్,డిప్యూటీ తహశీల్దార్,రెవెన్యూ ఇన్ స్పెక్టర్,సీనియర్ అసిస్టెంట్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా



**శివంపేట,మార్చి22(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలో రంజాన్ మాసం పర్వదినం సందర్భంగా శివంపేట,గూడూరు గ్రామాల ముస్లిం సోదరులకు శివంపేట గ్రామంలో గల మజీద్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పులిమామిడి నవీన్ గుప్తా మాట్లాడుతూ. రంజాన్ పర్వదినం మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం ఎంతో ఆనందకరంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు,శివంపేట మౌలి సాబ్లు, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, దావూద్ ప్రభు లింగం గౌడ్,మల్లేష్ యాదవ్,రిపోర్టర్ అజీజ్ బాయ్,దేవుని బోయిన కృష్ణ,కములయ్య గారి వెంకటేష్,బిజిలిపురం సత్తయ్య,షేక్ అలీ, వజ్జే శ్రీనివాస్,సరిగారి నారాయణ,సంఘని శ్యాంసుందర్,అన్వర్, మహమ్మద్ షబ్బీర్బాయ్,సద్దాం,ఈసారపు రాజు గౌడ్,శ్రీనివాస్ గౌడ్, బాసంపల్లి నర్సింలు,సరిగారి హరికృష్ణ,కొడకంచి రమేష్ గౌడ్,దొడ్లే సాయి రోహిత్,అరిగే నాగరాజు,మహేష్ యాదవ్,కార్తీక్ యాదవ్, గౌడగూడెం ప్రవీణ్ వర్ధన్,ఇసుగారి మధు,వంజరి సాయి,మాధవాచారి సంఘని భరత్,సంఘని కుమార్,మ్యాస ఆంజనేయులు,నిఖిల్,కొత్తపేట నిశాంత్,సల్మాన్,భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు నవీన్ గుప్తా అభిమానులు పాల్గొన్నారు.

## ఇష్టానురీతంగా కర్రీ పాయింట్లు

తనిఖీలు చేపట్టని అధికారులు



**కామారెడ్డి,మార్చి22(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇష్టానురితంగా కర్రీ పాయింట్ లో వెలుస్తున్నాయి.కామారెడ్డి కొత్త బస్టాండ్ పక్కన ఉన్న ఆర్కే లాడ్జి నుండి తిరుమల అపార్ట్మెంట్ వరకు ఈ కర్రీ పాయింట్ లు వెలిశాయి.రోడ్లపైనే వంటలు చేస్తున్నారు.దారిన పోయిన దుమ్మంతా వంట సామాగ్రిపై పడి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. అధికారులు మాత్రం అటువైపు చూడడం లేదు.దీనికి తోడు జిల్లా కేంద్రంలో రోజుకొక హొటల్స్ రెస్టారెంట్లు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి.ఫుడ్ ఇన్స్పెక్టర్ మాత్రం తనిఖీలు చేపట్టిన కార్యక్రమాలు లేవు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో పలు హొటలలో రెస్టారెంట్లలో ఈగలు, దోమలు బొద్దింకలు వచ్చిన సందర్భాలు ఉన్నాయి.అయినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.దీంతో ప్రజలు అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలవుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# రూ.2.50 కోట్ల వ్యయంతో 22వ వార్డులో బిటి రోడ్డు పనులు ప్రారంభం






**తుర్కయంజాల్,మార్చి22(సూర్య రేఖ)** ఇబ్రహీం పట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్‌రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామ్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్,మాజీ 22వ వార్డు కౌన్సిలర్,కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్యల ఆధ్వర్యంలో రూ.2.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులను ప్రారంభించారు.కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయ పూజారులు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి రోడ్డు అభివృద్ధి గురించి విజ్ఞప్తి చేయగా,ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తక్షణమే పనులు ప్రారంభించేందుకు అధికారుల ను ఆదేశించారు.ఈ రోడ్డు సాగర్ హైవే నుంచి తుర్కయంజాల్ మున్సిపాలిటిలోని 22వ వార్డులో ఉన్న వెంకటేశ్వర్ల నగర్ కాలనీ,సాయి నగర్ కాలనీ,సాయి ప్రియా నగర్ కాలనీ,శివాజీ నగర్ కాలనీ ఫేజ్ 1,ఫేజ్ 2,కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి తొర్రూర్ హెచ్ఎండి ఏ వరకు రెండు కిలోమీటర్ల మేర నిర్మించబడు తుంది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్,వెంకట్‌రావు, సాయి ప్రియనగర్ కాలనీ అధ్యక్షుడు కృష్ణ, ఇంద్రమ్మ కాలనీ అధ్యక్షుడు వేముల శంకర్, భాస్కర్ రెడ్డి, హనుమంతు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ యాదవ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్టు



**మందమర్రి,మార్చి22(సూర్యరేఖ)** నిరుద్యోగ యువతకు,విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడిలో భాగంగా హైదరాబాద్ కు వెళ్తున్న బీఆర్ఎస్వీ నాయకులను మందమర్రి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఇచ్చిన పిలుపుమేరకు శనివారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బిఆర్ఎస్వీ నాయకులు ఎండి ముస్తఫా,టౌన్ వైస్ ప్రెసిడెంట్ దాసరి నవీన్,ఎండి తాజ్ లను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారని ముస్తఫా తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తాఫా మాట్లాడుతూ. ప్రజా స్వామ్యయుతంగా నిరసన తెలుపడానికి తరలివెళ్తున్న తమను అరెస్ట్ చేయడం తగదన్నారు.విద్యా రంగానికి బడ్జెట్లో 15% నిదులు కేటాయించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న విద్యార్థి నాయకులను అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని అన్నారు.అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం రూ.23,108 కోట్ల బడ్జెట్ ను విద్యా రంగానికి కేటాయించడం వల్ల విద్య పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టం అవుతుందని అన్నారు. ఇప్పటికే ఈ రాష్ట్రంలో దాదాపు రూ.8 వేల కోట్లు విద్యార్థులకు రావాల్సిన స్కాలర్ షిప్,ఫీజు రియంబర్స్మెంట్లు పెండింగ్ లో ఉన్నాయని,వెంటనే వాటిని విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయింపులు ఫీజు రీయింబ ర్స్మెంట్ కూడా సరిపోని పరిస్థితి నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గంపెడు హామీలు ఇచ్చి తమ బడ్జెట్ లో అరకొర కేటాయింపులు చేపట్టి విద్యా రంగాన్ని అద:పాతాళానికి తొక్కడం దుర్మార్గమని మండి పడ్డారు.ప్రతి విద్యార్థికీ రూ.5 లక్షల విద్య భరోసా కార్డుకు బడ్జెట్ కేటాయింపులో సున్నా అని విమర్శించారు. ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఊసే లేదని, ప్రతి మండలానికి ఒకటి అని చెప్పి నేడు నియోజకవర్గానికి ఒకటి ఇంటర్నేషనల్ స్కూల్ ఇస్తామని అనడం దానికి బడ్జెట్ కేటాయిం చకపోవడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. రూ.3 లక్షలలోపు వార్షికాదాయం ఉన్నవారికి బీసీలకు మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తామని చెప్పి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అక్రమఅరెస్టులు అప్రజాస్వామికమన్నారు.

# అంగరంగ వైభవంగా పెద్దమ్మ జాతర





**అమ్మవారిని దర్శించుకున్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

**కొటారు బండ్లు ముదిరాజుల బోనాలు అమ్మవారికి ప్రదక్షణ**

**ఒగ్గు కళాకారుల కథలు పోతరాజుల విన్యాసాలు**

**రామాయంపేట,మార్చి22(సూర్య రేఖ)** ముదిరాజుల కుల దేవత దేవతల్లో వాన దుర్గగా వెలసిన పెద్దమ్మ తల్లికి రామాయంపేట పట్టణంలో గత 30 సంవత్సరాలుగా ముదిరాజులు అమ్మవారికి ఎంతో వైభవంగా ప్రతి సంవత్సరం బోనాలు ప్రదక్షిణతో పాటు యజ్ఞం,హెూమము పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహెూత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా ఒగ్గు కళాకారుల చేత పెద్దమ్మ కథను చెప్పడం ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు. కళ్యాణంతో పాటు అన్నదానాన్ని చేస్తున్నారు.ఈ సంవత్సరం అమ్మవారికి వర్షంలో మహిళలు రెండు కిలో మీటర్ల దూరం మహిళలు,జోరు వానలో అమ్మవారికి బోనాల ప్రదక్షిణ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శనివారం కొట్టారు బండ్లతో ప్రదక్షిణ నిర్వహణ జరిగింది.మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అమ్మవారిని శనివారం దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ముద్రాజ్ పెద్దమనుషులు పూజారులు అతనికి ఘనంగా స్వాగతం చెప్పి సత్కరించారు.రామాయంపేట ఎస్సై బాలరాజ్,సిఐ వెంకట రాజా గౌడ్ లను ముదిరాజ్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.అనంతరం సాయంత్రం బండ్లతో పాటు బోనాలతో మహిళలు తమ తమ ఇండ్లకు తరలించారు.ఈ కార్యక్రమంలో చౌదరి సుప్రభాత్ రావు,రమేష్ రెడ్డి,గజవాడ నాగరాజు, సరాప్ యాదగిరి,వెంకీ గారి శ్రీధర్ రెడ్డి,డేమే యాదగిరి, దోమకొండ యాదగిరి,అల్లాడి వెంకట్, చింతల స్వామి,రేవెల్లి వినయ్ సాగర్,సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్ లో హెూరాహెూరిగా కుస్తీ పోటీలు



**టేక్మాల్,మార్చి22(సూర్యరేఖ)** ప్రతీ యేటా హెూళీ పండుగ అనంతరం మండల కేంద్రమైన టేక్మాల్‌లో దుర్గమ్మ,పోచమ్మ జాతర ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.అందులో భాగంగా నాలుగవ రోజైన శనివారం కుస్తీపోటీలను నిర్వహించారు.ఈ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లాతోపాటు నిజామాబాద్,కామారెడ్డి అలాగే పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక,మహారాష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో మల్లయోధులు పోటీల్లో పాల్గొనేందుకు వచ్చారు.మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు హెూరాహెూరీగా కుస్తీ పోటీలు జరిగాయి. ఒకరిని మించి ఒకరు మల్లయోధులు తలపడుతుండటంతో ఎవరు గెలుపొందుతారో అని చూసేవారిలో ఉత్కంఠ నెలకొంది. రూ.100 నుంచి ప్రారంభమైన కుస్తీ పోటీలు వెండి కడెంతో ముగిశాయి. కుస్తీ పోటీలో గెలుపొందిన మల్లయోధులకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు. కర్ణాటక రాష్ట్రం చించోలి ప్రాంతానికి చెందిన హనుమంతు ఫైనల్ విజేతగా నిలిచి వెండి కడియాన్ని గెలుపొందాడు. అతనికి ఎస్సై రాజేష్ చేతుల మీదుగా వెండి కడియాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ ఈవో రాకేష్ కుమార్, నాయకులు భక్తుల వీరప్ప, కమ్మరి సిద్దయ్య, నిమ్మ రమేష్, ఆకుల పల్లి పాపయ్య, చింత రవి, వడ్ల గోవిందాచారి, ఎల్లుపేట రాజు, ప్రవీణ్ కుమార్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సమావేశానికి రండి నౌసీ లాల్ నాయక్



**కామారెడ్డి,మార్చి22(సూర్యరేఖ)**ఈ నెల 24న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శుభం ఫంక్షన్ హాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ సన్నాహాక సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ షట్కర్,పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్,జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు తదితరులు హాజరు కానున్నట్లు మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసి లాల్ నాయక్ తెలిపారు.కావున మాచారెడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు,యూత్ కాంగ్రెస్ సభ్యులు ఎన్ఎస్ఐ నాయకులు మైనార్టీ సెల్ ఎస్టీ సెల్ ఎస్సీ సెల్,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల నాయకులు హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసి లాల్ నాయక్ తెలిపారు.

## ఇస్రోజివాడిలో రూ.10 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**కామారెడ్డి,మార్చి22(సూర్యరేఖ)**కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడిలో శనివారం జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.పది లక్షల నిధులతో గ్రామంలో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణ పనులను భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ను కోరారు.సిసి రోడ్డు నిర్మాణ పనుల నిధుల విడుదలకు కృషిచేసిన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి ఇస్రోజివాడి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇస్రోజివాడి గ్రామ భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నీటి పొదుపుతోనే భవిష్యత్తు..!





**జలమండలి ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దిన వేడుకలు..**
**వెంగళ్రావ్ నగర్ దుర్గాబాయ్ దేశ్ముఖ్ బాలికల పాలి టెక్నిక్ కాలేజీలో కార్యక్రమం..**
**జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించిన ఎండీ అశోక్ రెడ్డి..**
**ప్రతి వాననీటి బొట్టును ఒడిసిపట్టి,భవిష్యత్తు తరాలకు అందించాలని సందేశం..**
**అవసరాలకు మించి జలవనరులను వినియోగించడం వల్లే దుస్థితి అన్న ఎండీ..**
**నీటిని పొదుపుగా వాడుకుంటే భవిష్యత్తు బాగుంటుందని వ్యాఖ్య..**

**రాజేంద్రనగర్,మార్చి 22** ప్రపంచంలో జీవకోటికి ఆక్సిజన్ తర్వాత అంతటి విలువైంది నీరు మాత్రమేనని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అన్నారు.ఆక్సిజన్ లేకపోతే ఒక నిమిషం కంటే ఎక్కువ సేపు బతకలేమని,అదే నీరు లేకపోతే ఒకట్రెండు రోజుల కంటే ఎక్కువ రోజులు బతకడం కష్టమని అన్నారు.నీరు అనేది విలాసవంతమైనది (లగ్జరీ) కాదని..అది అత్యవసరమైనది(నెస్సెసిటీ) అని చెప్పారు. అందుకు ఇంతటి ప్రాముఖ్యమైన నీటిని వృథా చేయకూడదని వివరించారు. జలమండలి ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం ఘనంగా నిర్వహించారు.వెంగళ్ రావునగర్ లోని దుర్గాబాయ్ దేశ్ ముఖ్ బాలికల పాలిటెక్నిక్ కళాశాల వేదికగా జరిగిన ఈ వేడుకలకు ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ. కోటీ 30 లక్షలు కలిగిన హైదరాబాద్ కు రోజూ తాగునీరు సరఫరా చేయడం పెద్ద సవాలుతో కూడుకున్న పని అన్నారు.పెద్ద పంపులు,భారీ పైపుల ద్వారా నగర పౌరులకు జలమండలి నీటి సరఫరా చేస్తోందని తెలిపారు.హైదరాబాద్ నగరంలో తగినంత స్థాయిలో భూగర్భ జలాలు లేకపోవడం వల్లే,150 కిలో మీటర్ల నుంచి తాగునీరు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. ఇక్కడ భూగర్భ జలాలు సరిపడా ఉంటే అంత శ్రమ పడే అవసరం లేదని చెప్పారు.నగరంలో తాగునీటికి ఇంత డిమాండ్ ఏర్పడడానికి కారణం..అవసరానికి మించి నీటిని వినియోగించడమే అన్నారు.13 లక్షల కనెక్షన్లలో కేవలం 42 వేల గృహాలే ట్యాంకర్ బుక్ చేసుకుంటున్నారని తెలిపారు.అందులో 500 మంది..75 రోజుల్లో 31 వేల ట్యాంకర్లు బుక్ చేసినట్లు చెప్పారు.22 వేల మంది 90 శాతం ట్యాంకర్లను అంటే..2.84 లక్షల ట్యాంకర్లను బుక్ చేస్తున్నారన్నారు.దీంతో వారి గృహాల్లో సర్వే చేస్తే, ఇంకుడు గుంతలు లేనట్లు గుర్తించామన్నారు. అదే వారి ప్రాంగణాల్లో ఇంకుడుగుంతలు ఉంటే ఈ దుస్థితి రాకపోయేదన్నారు. వారందరికీ ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా నోటీసులు జారీ చేశామని చెప్పారు.భూగోళంలోని నాలుగు వంతుల్లో మూడు వంతులు తాగడానికి పనికి రాదని,మిగిలిన ఒక వంతు మాత్రమే ప్రపంచ జనాభా తాగునీటికి వాడుకోవాలి అంటే..దాని విలువ ఎంతో అర్థం చేసుకోవాలన్నారు.నీటిని పొదుపుగా వాడుకుంటేనే..భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు.తాగునీటి ప్రాముఖ్యాన్ని గుర్తించి వాన నీటిని ఒడిసి పట్టి సహజ వనరుల్ని భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.





**10 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు..**

జల సంరక్షణ,నీటి పొదుపు అంశాలపై నేటి నుంచి 10 రోజుల పాటు జలమండలి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన ప్రచారరథాన్ని ఎండీ అశోక్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.బోర్డు పరిధిలోని అన్ని డివిజన్లలో ఈ అవగాహన కార్యక్రమాల్ని నిర్వహించనున్నారు.ఈ రోజే ఆయా డివిజన్లలో అవగాహన కార్యక్రమాల్ని ప్రారంభించారు. తర్వాత నీటి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విజయం సాధించిన విజేతలకు ఎండీ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఎన్సీ,డైరెక్టర్ ఆపరేషన్స్-2 వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్-1 డైరెక్టర్ అమరేందర్ రెడ్డి,సీజీఎం ప్రభు,జీఎం హరిశంకర్,ఇంకుడు గుంతల నిర్మాణ ప్రత్యేక అధికారి జాల సత్య నారాయణ, గాంధీగ్యాన్ ప్రతిష్ఠాణ్ (ఎన్జీవో) ఛైర్మన్ రాజేందర్ రెడ్డి,వైస్ ఛైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈదురుగాలులతో నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

## -ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కొల్చారం,మార్చి22(సూర్యరేఖ)** భారీ ఈదురు గాలులతో నష్టపోయిన చిరు వ్యాపారులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారులోని ఏడుపాయల టీ జంక్షన్ వద్ద శుక్రవారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో నష్టపోయిన చిరు వ్యాపార బాధితులను ఎమ్మెల్యే పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..జీవనోపాధి కొరకు పంట పొలాల అమ్ముకొని చిరు వ్యాపారం చేసుకునే వారి దుకాణాలు ప్రకృతి వైపరీత్యంతో పూర్తిగా ధ్వంసం అయ్యాయని,ఇది చాలా బాధాకరం అన్నారు. ఈదురుగాలులతో నష్టపోయిన చిరు వ్యాపారులను తక్షణమే ప్రభుత్వ పరంగా ఆదుకొని వారికి ఆర్థిక సహాయం అందజేయాలన్నారు.అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో వారికి లోన్స్ సౌకర్యం కల్పించాలన్నారు.జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి బాధితులకు నష్టపరిహారం ఇప్పించాలన్నారు. అలాగే విద్యుత్ అధికారులతో మాట్లాడి త్వరగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వ్యాపారస్తులకు విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు.ఈ విషయంపై అసెంబ్లీలో కూడా మాట్లాడడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.ఎమ్మెల్యే వెంట తహశీల్దార్ గఫర్ మియా ఎంపీ ఓ కృష్ణవేణి బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా,యువత విభాగం అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు,నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్,నరేందర్ రెడ్డి, వేమారెడ్డి, కొమ్ముల యాద గౌడ్,సాయిని సిద్ధి రాములు, కరెంటు రాజా గౌడ్, నింగోల చెన్నయ్య,ఆరె రవీందర్, ఆంజనేయులు, పశుపతి,సాయిని రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులకు నిరసనగా సిఐటియూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




**రామాయంపేట,మార్చి22(సూర్య రేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరి వెళుతున్న నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ నేపథ్యంలో సిఐటియూ పిలుపు మేరకు ప్రభుత్వ అక్రమ అరెస్టులకు నిరసనగా శనివారం రామాయంపేట మండల కేంద్రంలో బస్టాండ్ ఎదురుగా ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.తదనంతరం రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆరు గ్యారంటీల అమలు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజాస్వామ్యంలో ప్రగతిని పునరుద్దరిస్తామని చెప్పిన ప్రభుత్వం,సమస్యల పరిష్కారం కోసం వెళ్తున్న కార్మికులను, ఉద్యోగులను,మహిళలను చూడకుండా అక్రమంగా అర్ధరాత్రి పూట అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.సమస్యల కోసం ధర్నాలు చేస్తున్న నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ఏమాత్రం సబబు కాదన్నారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉన్నట్టా,లేనట్టా అని సిఐటియూ నాయకులు ప్రశ్నించారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఆపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి, సిపిఎం మల్లేశం,కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బీఆర్ఎస్ నాయకులు




**రామయంపేట,మార్చి22(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డుకు చెందిన చాకలి రాములు ఇటీవల బస్వాపూర్ గ్రామంలో స్లాబ్ వేయడానికి సెంట్రింగ్ సలాక కడుతూ కూలీ పనికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించారు.స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి స్పందించి బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని పట్టణ బీఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 6వ వార్డు యువ నాయకులు మద్దూరి భానుచందర్, సీనియర్ నాయకులు చింతల రాములు,మ్యాతరి కిషన్,శివాజీ యూత్ సభ్యులు నరేష్,శ్రీకాంత్,స్థానిక వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం



**రామాయంపేట,మార్చి22(సూర్యరేఖ)** రామాయంపేట మండలం దామరచెరువు గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించినందుకు మాదిగ సంఘం నాయకుల ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ ఆమోదించినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.తమ నాయకుడు అంబేద్కర్ ఆనాడు దళిత బిడ్డలో వెలుగులు నింపాడని,మందకృష్ణ మాదిగ తమ జీవితాల్లో వెలుగులు నింపాడని పేర్కొన్నారు.మాదిగలు డప్పులు కొట్టడానికి,చెప్పులు కుట్టడానికి మాత్రమే పరిమితం కాదని తాము హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి సాధించుకుంటామని తెలిపారు.అదేవిధంగా భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం విద్య ఉద్యోగాల్లో మాదిగలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి మాదిగల హక్కులను కోసం నిరంతరం కృషి చేస్తున్న మందకృష్ణ మాదిగకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని అయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ సంఘం నాయకులు జేరిపోతుల అశోక్,అభిషేక్,జేరిపోతుల భూపతి, సందీప్,శ్రీకాంత్,బాబు వసంత్,అనిల్ పాల్గొన్నారు.



## హద్దులు దాటి అసభ్యంగా.. కరెక్ట్ కాదు!

హీరోయిన్లు చాలామంది సినిమా అవకాశాల కోసం ఎదురుచూస్తుంటారు. ఈ క్రమంలో ఛాన్సుల్ని అందుకునే విషయంలో పలు సవాళ్లు ఎదురవుతుంటాయి. కానీ నిధి అగర్వాల్ కి మాత్రం తొలి మూవీ చేసేటప్పుడు వింతైన కండీషన్ పెట్టారట. అది చూసి ఈమె షాకైందట. "మున్నా మైకేల్' మూవీతో నా కెరీర్ మొదలైంది. ఇదో బాలీవుడ్ మూవీ. టైగర్ ష్రాఫ్ హీరో. ఈ సినిమాకు ఓకే చెప్పిన తర్వాత నాతో ఓ కాంట్రాక్ట్ పై సంతకం చేయించారు. అందులో నో డేటింగ్ అనే కండీషన్ కూడా ఉంది. అంటే సినిమా పూర్తయ్యేవరకు హీరోతో నేను డేటింగ్ చేయకూడదనమాట.కాంట్రాక్ట్ మీద సంతకం పెడుతున్నప్పుడు ఇవన్నీ గమనించలే గానీ తర్వాత వీటి గురించి తెలిసి ఆశ్చర్యపోయాను' అని నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తెలుగులో హరిహర వీరమల్లు, రాజాసాబ్ సినిమాలు చేస్తున్న నిధి.. ట్రోలింగ్ గురించి కూడా మాట్లాడింది. 'మంచి, చెడు చెప్పడానికి పద్ధతి ఉంది. హద్దులు దాటి అసభ్యంగా మాట్లాడటం మాత్రం సరికాదు. నేను అస్సలు ఇలాంటివి పట్టించుకోను' అని నిధి చెప్పుకొచ్చింది

## తెలుగులో సినిమా చేయకపోవడానికి కారణం అదే



పా. రంజిత్‌తో తంగలాన్ వంటి సూపర్ హిట్ అందుకున్న నటుడు చియన్ విక్రమ్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఇందులో భాగంగానే ఆయన నటిస్తున్న ఒక చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. విక్రమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వీర ధీర శూరన్' ఎస్.యు.అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను హెచ్.ఆర్.పిక్చర్స్ బ్యానర్‌పై రియా శిబు నిర్మిస్తుంది. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌ను వదలగా మంచి స్పందన తెచ్చుకుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో తాజాగా తెలుగులో ప్రమోషన్స్ నిర్వహించింది చిత్రయూనిట్. ఈ వేడుకకు నటులు విక్రమ్‌తో పాటు ఎస్‌జే సూర్య వచ్చి సందడి చేశారు. అయితే వేడుకలో ఒక రిపోర్టర్ విక్రమ్‌ని అడుగుతూ.. తెలుగులో స్ట్రెయిట్ సినిమాలు ఎందుకు చేయట్లేదని అడుగుతాడు. దీనికి సమాధానంగా విక్రమ్ మాట్లాడుతూ.. దానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి మంచి కథ దొరకకపోవడం. మరోకటి.. ఇండియన్ సినిమా ఇండస్ట్రీ ప్రస్తుతం వరల్డ్ వైడ్‌గా పాకడం. పాన్ ఇండియా సినిమాల వలన నేను తమిళంలో చేసిన సినిమాను మీరు తెలుగులో ఇక్కడ చూస్తున్నారు. తెలుగులో వచ్చిన సినిమాలను నేను ఓటీటీలో తమిళంలో చూస్తున్నాను. ఇలా ఎక్కడ చేసిన చూసే భాష ఒకటే అవుతుంది కాబట్టి తెలుగులో చేయడం లేదంటూ విక్రమ్ చెప్పుకోచ్చాడు. ఈ చిత్రంలో మలయాళ విలక్షణ నటుడు సూరజ్ వెంజరముడ్‌తో పాటు ఎస్.జె.సూర్య, దుశరా విజయన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

## 'లుసిఫర్ 2' సినిమాకి మోహన్‌లాల్ పారితోషికం ఎంతంటే.!



మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్ బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మంజు వారియర్ టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు పృథ్వీరాజ్. అయితే ఈ సినిమాకు మోహన్ లాల్ తీసుకున్న పారితోషికం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు పృథ్వీరాజ్. ఆయన మాట్లాడుతూ.. లల్లెట్టన్ (మోహన్‌లాల్) వలనే ఈ సినిమా సాధ్యమైంది. మోహన్‌లాల్ ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డాడు. ఒక దర్శకుడిగా, నేను నిర్మాతల గురించి ప్రతి క్షణం ఆలోచిస్తాను. మనం ఖర్చు చేసే ప్రతి రూపాయికి విలువ ఇవ్వాలని భావిస్తాను. 'లూసిఫర్ 2: ఎంపురాన్' కోసం మోహన్‌లాల్ ఒక్క పైసా కూడా రెమ్యూనరేషన్ తీసుకోలేదు. ఆయన పారితోషికం వదులుకోవడం వల్లే ఈ సినిమా తెరకెక్కిందని చెప్పడంలో సందేహం లేదు. ఆయన రెమ్యూనరేషన్‌ను కూడా సినిమా నిర్మాణానికి ఉపయోగించాం. స్క్రీన్‌పై చూస్తే ఆ విషయం మీకు స్పష్టంగా అర్థమవుతుంది. గేమ్ ఆఫ్ థ్రోన్స్ నటుడు జెరోమ్ ఫ్లిన్‌తో పాటు చాలా మంది విదేశీ నటులు ఇందులో పాల్గొన్నారు. వారంతా సినిమాకి చాలా సహకారం అందించారంటూ పృథ్వీరాజ్ చెప్పుకోచ్చాడు.

### అందరూ నన్ను తెలుగమ్మాయనుకుంటారు..

## కోపం వస్తే తెలుగులోనే తిడతా!



పదిహేనేళ్ల వయసులోనే కెమెరా ముందుకు వచ్చేసింది మిల్కీ బ్యూటీ తమన్నా. హీరోయిన్‌గా ఎన్నో సినిమాలు చేసింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం ఓదెల 2. ఇది 2021లో వచ్చిన ఓదెల రైల్వే స్టేషన్‌కు సీక్వెల్‌గా తెరకెక్కింది. హెబ్బా పటేల్, వశిష్ట సింహ కీలక పాత్రలు పోషించారు. సంపత్ నంది పర్యవేక్షణలో అశోక్ తేజ దర్శకత్వం వహించాడు. శనివారం నాడు ఈ సినిమా రిలీజ్ డేట్ ప్రకటించారు. ఏప్రిల్ 17న ఓదెల 2 ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అందులో తమన్నా ముఖం రక్తసిక్తంగా కనిపిస్తోంది. ఈ సందర్భంగా తమన్నా మాట్లాడుతూ.. అందరూ నన్ను తెలుగమ్మాయే అనుకుంటారు. నేను కూడా అలాగే ఫీలవుతాను. నాకు కోపం వచ్చినప్పుడు తెలుగే మాట్లాడతాను. తెలుగులోనే తిడతాను అని చెప్పుకొచ్చింది. ఇకపోతే ఓదెల 2 కోసం తమన్నా మాంసాహారం తినడం కూడా మనేసింది.




## యష్ 'టాక్సిక్' రిలీజ్ డేట్ ఫిక్స్

'కేజీఎఫ్' పేరుతో డైరెక్టర్ ప్రశాంత్ నీల్, హీరో యష్ గుర్తొస్తారు. ఈ ఫ్రాంచైజీలో వచ్చిన రెండు సినిమాలతో వీళ్ల కెరీరే మారిపోయింది. ప్రస్తుతం నీల్.. తారక్ తో మూవీ చేస్తుండగా, యష్ 'టాక్సిక్' అనే చిత్రంలో నటిస్తున్నాడు. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తీస్తున్న 'టాక్సిక్'.. భారీ స్థాయిలో తీస్తున్నారు. కొన్నిరోజుల క్రితం బెంగళూరులో షూటింగ్ వల్ల ఈ మూవీ వివాదంలోనూ చిక్కుకుంది. సరే ఇవన్నీ పక్కనబెడితే ఇప్పుడు చిత్ర విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి 19న థియేటర్లలోకి వస్తామని పేర్కొన్నారు. మార్చిలో అంటే పరీక్షల సీజన్. అయినా సరే యష్ వస్తున్నాడంటే సాహసమనే చెప్పాలి. మరోవైపు తర్వాత వారమే అంటే మార్చి 26న నాని 'ప్యారడైజ్' రిలీజ్ కానుంది. మరోవైపు రామ్ చరణ్-బుచ్చిబాబు ప్రాజెక్టుని కూడా 26నే రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. ఒకవేళ ఇది ఫిక్స్ అయితే మాత్రం 'టాక్సిక్' వల్ల చరణ్ కి కాస్త ఇబ్బంది ఉండొచ్చు. ఎందుకంటే యష్, చరణ్.. ఇద్దరివీ పాన్ ఇండియా మూవీసే. వారం గ్యాప్ లో ఈ రెండు సినిమాలు రిలీజై హిట్ అయితే పర్లేదు. లేదంటే మాత్రం ఒకరి వల్ల మరొకరికి వసూళ్లపై దెబ్బ పడే ఛాన్స్ ఉండొచ్చు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,